# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 29 మే 2025 సంపుటి : 23 సంచిక : 351 పేజీలు : 12 వెల : రూ.4.00








## సురవరం ప్రతాప రెడ్డి జయంత్యోత్సవం, పురస్కార ప్రదానోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సురవరం ప్రతాప రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ భాష, యాసకు మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యంతో సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన "సురవరం ప్రతాప రెడ్డి" 129వ జయంత్యోత్సవం, పురస్కార ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన కలంతో నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడితెలంగాణ వైతాళికుడిగా సురవరం ప్రతాప రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచారని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. మనకు కూడా భాష, యాస ఉందని చాటిచెప్పిన గొప్ప వైతాళికులన్నారు. కేవలం సాహితీవేత్తగా మాత్రమే ఆయనను చూడటం సరికాదని, గొప్ప స్వాతంత్ర పోరాట యోధుడన్నారు.అలాంటి మహనీయుడి గొప్పతనాన్ని భావి తరాలకు తెలిసేలా తెలుగు విశ్వ విద్యాలయానికి పెట్టామని వివరించారు. ఇది ఆయనకు మనం ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. అనంతరం ఈ ఏడాదికి గానూ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అనుమాండ్ల భూమయ్య, ప్రముఖ రచయిత, పరిశోధకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఎల్లూరి శివా రెడ్డి, శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కె.ఐ.వర ప్రసాద్ రెడ్డి, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ కార్యదర్శి సురవరం పుష్పలత, ట్రస్ట్ సభ్యులు సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, సురవరం రఘువర్ధన్ రెడ్డి, సురవరం విజయభాస్కర్ రెడ్డి, సురవరం రంగా రెడ్డి, సురవరం అనిల్ కుమార్ రెడ్డి, సురవరం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ బ్యూరో

# తెలంగాణ భాష, యాసకు మరింత గుర్తింపు తీసుకొస్తాం




2

## లక్ష్మీనరసింహుడి దయతోనే ఇంతగా ఎదిగా

-ఆలయ పునఃప్రతిష్టలో పాల్గొన్న భట్టి

ఖమ్మం : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడ వల్లి గ్రామం లో శ్రీ యోగానంద లక్ష్మీ నరసిం హస్వామి ఆలయ పున:ప్రతిష్ట మ హోత్స వం అబి వృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వ హించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ. 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయ లను కేటాయించారు. పున:ప్రతిష్ట అనంతరం డిప్యూటీ సీఎం భట్టిమాట్లాడుతూ..



2

## ఎపిలో పెరుగుతున్న కరోనా కేసులు

-మరో ఇద్దరికి పాజిటివ్‌గా గుర్తింపు

విజయవాడ : కరోనా వైరస్ మరోసారి కలవరపెడుతోంది.. ప్రపంచవ్యాప్తంగా విజృంభించి.. ఎన్నో లక్షలమంది ప్రాణాలు తీసిన ఈ వైరస్.. మరోసారి విరుచుకుపడుతోంది.. అయితే ఈ కొత్త వేరియంట్ డేంజర్కాదని వైద్యులు అంటున్నా, జాగ్రత్తగా ఉండాల్సిందేనని సూచిస్తున్నారు. దేశవ్యాప్తంగా క్రమంగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతూనే



2

## ఎన్‌టీఆర్‌కు టిడిపి నేతల ఘననివాళి

-రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది ప్రత్యేక ముద్ర

-తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన అశోక గజపతి

కడప : సాటిలేని చరిత్ర ఎన్టీఆర్‌దని.. ఆయన నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని తెదేపా సీని యర్ నేత అశోక్‌గజపతి రాజు అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా మహానాడులో నేతలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. యుగపురుషుడికి నివాళి తీర్మానాన్ని అశోక్‌గజపతిరాజు ప్రవేశపెట్టగా.. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, చినరాజప్ప బలపరిచారు. ఎన్టీఆర్‌తో కలిసి రాజకీయ ప్రయాణం నా అదృష్టం. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా కొనసాగుతూనే ఉంటుంది. ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా చంద్రబాబు భయపడలేదు. తెదేపా కుటుంబ పెద్దగా చంద్రబాబు నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని

## రైతులకు కేంద్రం శుభవార్త

- వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు
- వరిపై 69 రూపాయలు పెంచుతూ నిర్ణయం

**న్యూఢిల్లీ :** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది.ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు- ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు- కేటాయిస్తున్నట్లు- తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు- అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధ(ః÷రా) కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

## సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

- శానిటేషన్ సిబ్బందిని తొలగింపు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు



**హైదరాబాద్:**కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు. వీరు టాయిలెట్లు-, తరగతి గదులు శుభ్రం చేసేవారు. గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు-, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా విద్యార్థులే రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని కవిత పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాలలోని వాచ్‌మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యాసంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీ-గా ఏర్పడి క్వాలిటీ- చెక్ చేసుకునేవారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా చేయవలసి వస్తుందన్నారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని కవిత పేర్కొన్నారు. ఇక్కడ ఆడియోలో వర్షిని గారు చెప్పిన దాంట్లోనే సమాధానం ఉంది. బోర్డు తుడవడం టాయిలెట్ కడగడం ఒకటి కాదు. మేడం గారి పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా. అది కూడా రెగ్యులర్‌గా. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే -మిగతా 2లో

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూ.ఎన్టీఆర్ నివాళి

### ఘాట్ వద్ద పలువురు శ్రద్ధాంజలి

**హైదరాబాద్ :** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి నివాళి అర్పించారు. నందమూరి అభిమానులు, తెదేపా నేతలు అక్కడికి తరలివచ్చారు. తండ్రికి నివాళి సందర్భంగా తనయుడు రామకృష్ణ ఉద్వేగానికి లోనయ్యారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద మాజీ టిడిపి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ ఖ్యాతి గడించిన ఏకైక తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి



చేస్తామన్నారు. రాజకీయాల్లో, సినిమాల్లో ఆయనకు తారాస్థాయిలో అభిమానులున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ అంటే ఓ ప్రభంజనం అని.. ఆయనో సంచలనం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కేసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు

**హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీ ఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని



రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమ య్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ -మిగతా 5లో

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ,.రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటు న్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించం డంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణం గా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.

## మొదటి పేజీ తరువాయి...

### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై

## మండిపడ్డ కెటిఆర్

**మొదటి పేజీ తరువాయి.....** చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

## లక్ష్మీనరసింహుడి దయతోనే

దశాబ్దాలుగా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉందన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా అని, స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని చెప్పారు. దశాబ్దాలుగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా. రూ. 4 కోట్ల 74 లక్షల రూపాయలు దేవాలయ అభివృద్ధి కి కేటాయించాము. మీరందరూ గెలిపిస్తేనే నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను. రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రజా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుంది. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ పోతుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణం కింద 20 వేల కోట్ల రూపాయలు ఇస్తుంది. 22 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతులకు రుణమాఫీ చేశాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి రూ.12 వేలు ఇస్తున్నాం' అని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి ఎన్నికల కార్యక్రమం ఇక్కడి నుంచే మొదలు పెట్టా. శ్రీయోగనంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నేను ఈస్థాలో ఉన్నా. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు ఉండాలి. ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది. పేద ప్రజలకు గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ లాంటి పథకాలు ఈ ప్రభుత్వం అందజేస్తుంది. రైతు భరోసా, రుణమాఫీ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం అందజేస్తుంది. పేద ప్రజలకు ఇందిరా గిరి ఆవాస్ యోజన పథకం కూడా ఉంది' అని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## ఎపిలో పెరుగుతున్న కరోనా కేసులు

ఉంది.. ఇప్పటికే పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటిపోయినట్టు- అధికారిక లెక్కలే చెబుతున్నాయి.. అయతే, ఏపీలోనూ కోవిడ్ 19 కేసులు వెలుగు చూస్తున్నాయి.. రాష్ట్రంలో తాజాగా, మరో మూడు కరోనా పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షల అనంతరం ఏలూరుకు చెందిన భార్యాభర్తలకు కరోనా సోకినట్లుగా తేల్చారు వైద్యులు.. మరోవైపు, తెనాలికి చెందిన 83 ఏళ్ల వృద్ధుడు కరోనా బారినపడ్డారు. వృద్ధుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఇద్దరికి కరోనా నిర్ధారణ కాగా, దేశవ్యాప్తంగా కేసులు వెయ్యి దాటినట్టు- అధికారులు వెల్లడించారు. అయితే, కరోనా బారినపడకుండా.. ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు..

## ఎన్‌టీఆర్‌కు టిడిపి నేతల ఘననివాళి

అశోక్‌గజపతి రాజు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మహోన్నత శిఖరంపై నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు జాతి చరిత్రను తిరగరాసి వెలుగులు నింపిన మహనీయుడు ఆయన అని మంత్రి పయ్యావుల కేశవ్ నివాళి అర్పించారు. సినీ రంగంలో రారాజుగా విరజిల్లుతూ రాజకీయాల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ మేరకు దివంగత నేతకు ఆయన నివాళి అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆదర్శ నేత అని ఆయన ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం తపించారని అన్నారు. అలాంటి ఆశయాలను నాయకులు కొనసాగించాలన్నారు. తెలుగుజాతికి ఇవాళ పర్వదినమని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభ చూపారని కొనియడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు. బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలన్నారు. కొందరికే పరిమితమైన అధికారాన్ని సామాన్యుల వద్దకు తీసుకువచ్చారన్నారు. తెలుగు జాతికి సేవ చేయాలని సినీ రంగాన్ని విడిచి పెట్టి ఎన్టీఆర్ రాజకీయంలోకి వచ్చారనిమంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో తెలుగు జాతికి ఎన్టీఆర్ మంచి పేరు తెచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అచ్చెన్నాయుడు, పలువురు టీడీపీ నేతలు నివాళర్పించారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాజకీయలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో చైతన్యం తెచ్చారని తెలిపారు. ఆనాడు జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను ఏకం చేసి పోరాటం చేసిన ఘనత ఎన్టీఆర్‌దని గుర్తుచేశారు.బడుగు బలహీన వర్గాలకు అవకాశం ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వెల్లడించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని కొనియాడారు. వికేంద్రీకరణ, ఫెడరల్ వ్యవస్థ బలోపేతం కోసం పనిచేశారన్నారు. నేషనల్ ఫ్రంట్‌తో కేంద్రంలో ప్రత్యామ్నాయం తీసుకువచ్చారన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ పెద్దపీట వేశారని, కిలో బియ్యం రూ.2కే ఇచ్చారని కొనియాడారు. రైతు రుణాలు రద్దు, రూ.50కే హార్స్ పవర్ కరెంట్ అందజేసిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో...

టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు- చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ- ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు. దీంతో పాటు- 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు- ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్స్ డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## బంగాళాఖతంలో బలపడిన అల్పపీడనం

**విశాఖపట్నం :** బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- -మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక
- -ఎన్నికను ప్రకటించి..ప్రమాణం చేయించిన వర్ల రామయ్య
- -బాబుకు మద్దుతగా పలువురు నామినేషన్లు
- -గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- -శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ




**కడప :** తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ-డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని-కై-న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు- ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు- మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

### రాజకీయ, సినీ రంగాల్లో

## రాణించిన ఏకైక నేత

- -ఎన్టీఆర్‌కు నివాళితో రెండోరోజు మహానాడు ప్రారంభం
- -వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు పుష్పాంజలి



**కడప :** దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళితో టీడీపీ మహానాడు రెండవ రోజు ప్రారంభమైంది. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యనేతలు నివాళు లర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మహానాడు తొలిరోజు కీలక అంశాలపై చర్చించుకున్నా మన్నారు. పార్టీ బలోపేతం, ప్రజలకు మేలు చేసేలా చర్చలు జరిగాయన్నారు. తెలుగుజాతి ఆరాధించే మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగుజాతికి పండగ రోజు అని అన్నారు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతులకు నేస్తం అని వెల్లడించారు. ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024 ప్రజల తీర్పుతో విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు వెళ్తున్నామని అన్నారు. పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ... ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే... 'నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి' అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు... చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం.... సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం.

## సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు

**అమరావతి :** కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ.. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన.. దమ్మంటే కడపలో మహానాడు పెట్టడంకాదు...రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు-గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

### లోకేశ్‌ను పార్టీ

## వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాలి

### మహానాడులో ధూళిపాళ్ల, పయ్యావుల డిమాండ్

**కడప :** మంత్రి నారా లోకేశ్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాలంటూ డిమాండ్ ముందుకు వచ్చింది. కడపలో జరుగుతోన్న మహానాడు వేదికగా నారా లోకేష్‌కు కీలక పదవి ఇవ్వాలని పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర ప్రతిపాదించారు. నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని తాము మినీ మహానాడులో తీర్మానించామని సీఎం చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ధూళిపాళ నరేంద్ర చెప్పారు. పార్టీలోని వారంతా కోరుకుంటున్న విధంగా నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు ధూళిపాళ నరేంద్ర విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టాలని తెలుగుదేశం పార్టీలో ఏకాభిప్రాయం వ్యక్తమవుతుంది. అందులోభాగంగా పార్టీలోని సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోపాటు- పలువురు నేతలు ఇదే విషయాన్ని బుధవారం మహానాడు వేదికగా స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేశ్ తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలని పార్టీ కార్యకర్తల నుంచి డిమాండ్ వస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కార్యకర్తలతో పాటు- నేతలంతా ఇదే కోరుకుంటున్నారని చెప్పారు. లోకేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలన్నది ఇప్పుడు అత్యవసరం అన్నారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఇది సహేతుకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కడపలోని 'మహానాడు' ప్రాంగణంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. పార్టీ జాతీయ అధ్యక్ష్యుడిగా మరోసారి సీఎం చంద్రబాబు నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఆ క్రమంలో నారా లోకేశ్‌ను సైతం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికే నారా లోకేశ్.. ప్రజా క్షేత్రంలోనే కాదు.. మంత్రిగా కూడా సక్సెస్ అయ్యారని పార్టీ కేడర్ సైతం స్పష్టం చేస్తుంది. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ స్థానం నుంచి నారా లోకేశ్ విజయం సాధించారు. అనంతరం చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో అత్యంత కీలమైన విద్య, ఐటీ-శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అదీకాక.. 2023 జనవరి 27వ తేదీన నారా లోకేశ్.. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. ఈ యాత్ర ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజా క్షేత్రంలో లోకేశ్ పరిణితి చెందిన నాయకుడిగా ప్రజల నుంచి మన్ననలు అందుకున్న విషయం విదితమే.

## పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

- -కార్యకర్తలే అధినేతలుగా మహానాడు
- -కోవర్టు రాజకీయాలు సహించేది లేదు
- -వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు
- -మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు




**కడప:** కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తే నా సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తు న్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటు న్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తు న్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడిం చారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు- విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు- మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం.

సంపాదకీయం

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమథనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందించింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది. అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈ సారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# ప్రశ్నిస్తే నక్సలైటా...!

కేంద్రంలో మూడవసారి అధికారంలోకి, వచ్చిన బిజెపి ప్రభుత్వం అత్యంత ఉత్సాహంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ భారత పార్లమెంటు సాక్షిగా ఎన్నికైన ప్రధానమంత్రి మంత్రులు వీరందరూ కలిసి తప్పుడు ఆలోచనలతో, ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే వారిపై తన పాపిష్టి ధమాకాండకు పాల్పడుతుంది. అర్బన్ నక్సలైట్ పేరుతో కేసులు బనాయించి, జైలు పాలు చేస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి తమ హిందూ సామ్రాజ్య పాపిష్ట రాజ్యాంగ ఈ దేశాన్ని మార్చడానికి ఒక లక్ష్యం పెట్టుకుని పని చేస్తుందని చెప్పాలి. అందులో భాగంగానే మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ ఈ దేశంలో అమలు చేయడానికి పూనుకుంటుంది. దీంతో అనేక దారుణాలకు పాల్పడుతుందనే చెప్పాలి. దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల మధ్య విభజన రేఖను సృష్టిస్తుంది. పాలనలో పారదర్శకత పాటించకుండా రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించే పరిస్థితికి వారు వచ్చారు. ఇలాంటి రాజకీయ, సామాజిక, పరిస్థితులు సంక్షోభాన్ని సృష్టిస్తాయి. విభిన్న అవకాశాలను చాకుగా చూపుతూ, విపక్ష పార్టీలపై దృశ్యప్రచారం చేస్తున్నాయి. పెహల్గాం దాడితో పాకిస్థాన్ తో మొదలైన యుద్ధం చివరికి అమెరికా జక్యంతో సద్దుమణిగింది. అంటే ప్రభుత్వం ఇక్కడ, పగ్గాలు అక్కడ ఉన్నట్టుగా అర్థమవుతుంది. అమెరికా సామ్రాజ్యవాదంతో చేతులు కలిపి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని భ్రష్టు పట్టి స్తున్నారు. ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చాంస్యంగా మారుతున్న సంఘటనలు అందరినీ కలిసి వేస్తున్నాయ్. కొంత ఆవేదనకు గురిచేస్తుంది. సామాన్య సగటు మేధావి ఆలోచించే విధానంలో కొంత మార్పు కనిపిస్తుంది. ఆ మార్పు కాస్త రాజకీయ సామాజిక పరిణతికి తోర్పడుతుందని చెప్పాలి. బిజెపి తన మతోన్మాదా ఆలోచనలను మరింతగా పదును పెడుతూ, ప్రజాస్వామ్యవాదులు లేకుండా, చేయాలనే కోణం ఒకవైపు, ఆదివాసీ, గిరిజనుల కోసం అడవుల సంరక్షణ కోసం పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో యుద్ధం ప్రకటించింది. వారిని చంపివేస్తుంది. ఇదంతా జరుగుతున్న నేపథ్యంలో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులను చర్చలకు పిలవకుండా, వారి శవాల చుట్టూ సంబరాలు జరపడం ఏ రాజ్యాంగం చెబుతుందో, చెప్పాలి. 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం వెనుక భావ ప్రకటన హక్కుల ను కాల రాస్తున్నారని అర్థం అవుతుంది. వారిని చంపేముందు వారి సమస్యకు చూపే డిమాండ్లను పరిష్కరించడానికి ముందుకు రావాలి. కానీ పోరాటం సాగిస్తున్న వారిపై మారణహోమాన్ని సృష్టించడం మనుషుల్ని చంపే అధికారం ఏ చట్టం చెబుతుంది. ఎవరి హక్కుల కోసం వారు ఉద్యమిస్తున్నారో, తెలుసుకోవాలి. ప్రభుత్వం చేయలేని కొన్ని పనులను మావోయిస్టులు నిర్వహిస్తున్నారని, సమాజం నమ్ముతుంది. నక్సల్ బరి తో మొదలైనా ఉద్యమం నేటి వరకు కొనసాగుతుంది. అంటే ప్రజల తరఫున వారు నిలుస్తున్నారనిర్థం. భూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం, బానిస వ్యవస్థ రద్దు కోసం నిలబడ్డారు. దొరల జాకీర్దారుల అహంకారంతో పల్లె సీమలు అల్లాడిపోతుంటే వారి చేత బంధుకు పట్టించి వారికి మద్దతుగా నిలిచింది. సైదులు పోరాడినారు. ఉన్నంత చదువులు విద్యావంతులై అడవి బాట పట్టిన అన్నలు సమాజం వైపు మాత్రమే నిలబడ్డారని గమనించాలి. దానికి నేటి పల్లెలు కొన్ని సాక్ష్యంగా నిలుస్తాయి. ఆపరేషన్ కాగర్ పేరుతో సాగిస్తున్న మానవ దమన ఖండన్నీ ఆపాలని, ప్రజాస్వామ్య రక్షకులు, కవులు, కళాకారులు, మేధావులు, పౌరహక్కుల నేతలు, విపక్ష పార్టీలు తమ అభిప్రాయాలను తెలియజేస్తుంటే, ఏమాత్రం స్పందించడం లేదు అంటే మీలో ప్రజాస్వామ్య విలువలు ఎవరికి పట్టమని చెప్పాలి. తెలంగాణ ప్రతి జిల్లాలో వారి పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అడవుల విధ్వంసం ఆగిపోయింది. పల్లెల్లో వెట్టి చాకిరి విముక్తి జరిగింది. రైతు, కూలీ ఉద్యమాలు నడిపి ప్రజలకు మద్దతుగా నిలిచిన సంఘటనలు అనేకం. ఎంతో మంది విప్లవకారుల నెత్తుటి మరకలతో తడిసిన నల్లని రేగడిలో ఎర్రని నెత్తురు పారిస్తే పచ్చని పైరై వారు మొలకెత్తుతారని చెప్పవచ్చు. రాజకీయ, సామాజిక, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో కొరత సృష్టించినప్పుడు అది అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతుంది. సాయుధ బలగాలు తుపాకీ పట్టడం రాజ్యాంగ వ్యతిరేకమే కావచ్చు? కానీ ఆనాటి పరిస్థితుల పరిణామాల మధ్య సాగిలబడి నడిచింది. కానీ నేడు చర్చల సారాంశం ముందుకు వచ్చినప్పుడు, వారు ప్రభుత్వం ముందు పెట్టే సమస్యల్ని పరిష్కరిస్తే, మావోయిస్టుల రాజ్యం ఉండదని చెప్పాలి. కావున నేటి పాలకులు మావోయిస్టుల మృతదేహాలను వారి బంధుమిత్రులకు అప్పజెప్పడానికి వెనకడుగు వేస్తున్నాయంటే, వారు ఏ ధర్మం పాటిస్తున్నారో చెప్పాలి. ప్రధానమంత్రి గారు, సమాజంలో ఎక్కడ ఎదురీత వస్తుందోనని భయానికి గురి కావడం అనుకుంటారు. దేశంలో ప్రజాస్వామ్యం రక్షణ కావాలి. ప్రజాభివృద్ధి కావాలి. కులం, మత, ప్రాంత వివక్షతలు పోవాలి. కావున ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ ను ఆపండి.! ప్రశ్నించే గొంతుకలను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు చేయడానికి నిలిపివేయండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ సంఘటితం కావాలని, బిజెపి మతోన్మాద పాపిష్టు సామ్రాజ్యవాదం రాజ్యాన్ని కూల్చడానికి, ఓటు అనే ఆయుధాన్ని కలిగి ఉన్న ప్రతి ఒక్కరు దేశాభివృద్ధి కోసం దేశ స్వతంత్రం కోసం పోరాడిన హక్కుల కోసం నిలబడిన వారి వైపు నిలబడదాం. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందా.

**-గద్దల మహేందర్, జనగామ...**

# బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం



బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మళ్లీ సంక్షోభ దిశగా పయనిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, విద్యార్థి ఉద్యమాలు, సైనిక జోక్యం, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు వంటి ఘటనలు దేశాన్ని ఒక కొత్త రాజకీయ గందరగోళంలోకి నెట్టాయి. ప్రస్తుతం, తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనిస్ రాజీనామా ఆలోచనలో ఉన్నారనే వార్తలు, సైనిక పాలన అంతం కావచ్చనే ఊహాగానాలు సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా యూట్యూబ్‌లో వైరల్‌గా మారాయి. ఈ వ్యాసం బంగ్లాదేశ్ రాజకీయ పరిణా మాలను, యూనిస్ రాజీనామా ఊహాగానాలను, సైనిక పాలన అవకాశాలను రేఖామాత్రంగా వివరిస్తుంది. 2024 ఆగస్టులో, ఉద్యోగ రిజర్వేషన్ విధానంపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయారు. ఈ ఉద్యమంలో సైన్యం కీలక పాత్ర పోషించింది. నిరసనకారులను అణచివేయకుండా, హసీనాను సురక్షితంగా భారత్‌కు తరలించడంలో సైన్యం సహా యపడింది. అనంతరం, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, గ్రామీణ్ బ్యాంక్ వ్యవస్థాపకుడు మహమ్మద్ యూనిస్‌ను తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నియమించారు. యూనిస్ నాయకత్వంలో ఎన్నికలు నిర్వహించి, సంస్కరణలు చేపట్టాలనే హామీతో ప్రభుత్వం ఏర్పడింది. అయితే, ఈ హామీలు నెరవేరకపోవడం, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం, సైనిక నాయకత్వంతో విభేదాలు యూనిస్ ప్రభుత్వాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.మే 23, 2025 నాటి వార్తల ప్రకారం, మహమ్మద్ యూనిస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా రాజకీయ పార్టీల మధ్య సఖ్యత లేకపోవడం, ఎన్నికల నిర్వహణపై సైన్యం ఒత్తిడి చేయడం చెప్పబడుతోంది. నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నాయకుడు నహిద్ ఇస్లామ్, యూనిస్ రాజీనామా గురించి ఆలోచిస్తున్నట్లు తాను విన్నానని, రాజకీయ పార్టీలు ఐక్యంగా లేకపోతే పనిచేయలేనని యూనిస్ తెలిపారని బీబీసీతో చెప్పారు.యూనిస్‌పై ఒత్తిడి పెరగడానికి కారణాలు బహుముఖీనంగా ఉన్నాయి. మొదట, ఆయన ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) వంటి ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల తేదీని ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టాయి. రెండవది, యూనిస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. ఉదాహరణకు, మయన్మార్ సరిహద్దులో 'మానవతా కారిడార్' ఏర్పాటు ప్రతిపాదన, శిక్షపడిన ఇస్లామిస్ట్ నాయకుల విడుదల, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులకు క్షమాభిక్ష వంటి చర్యలు సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించాయి.అయితే, కొందరు నిపుణులు యూనిస్ రాజీనామా ఊహాగానాలను వేరే కోణంలో చూస్తున్నారు. రాజీనామా బెదిరింపుగా యూనిస్ మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు భావిస్తున్నారు. యూనిస్‌కు విద్యార్థి నాయకులు, పౌర సమాజం నుంచి గణనీయమైన మద్దతు ఉంది, ముఖ్యంగా "మార్చ్ ఫర్ యూనస్" వంటి నిరసనల ద్వారా ఇది స్పష్టమవుతోంది.సైనిక పాలన గురించిన చర్చ బంగ్లాదేశ్‌లో కొత్త కాదు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత సైన్యం తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. అయితే, యూనిస్‌తో ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ మధ్య విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఎన్నికల జాప్యం, యూనిస్ సైనిక సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ కమ్రుల్ హసన్ అమెరికా రాయబారితో చర్చలు జరపడం వంటి అంశాలు సైన్యంలో అసంతృప్తిని పెంచాయి. ఈ నేపథ్యంలో, సైన్యం మరోసారి అధికారం చేపట్టే అవకాశం గురించి ఊహాగానాలు ఉన్నాయి.మార్చి 2025లో యూనిస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగే అవకాశం ఉందని, ఆర్మీ చీఫ్ నేతృత్వంలో అత్యవసర సమావేశం జరిగిందని వార్తలు వచ్చాయి. జనరల్ వకార్ డిసెంబర్ 2025 నాటికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని, యూనిస్ నిర్ణయాలను "అస్వీకా ర్యం"గా పేర్కొన్నారని హిందీ వార్తలు తెలిపాయి. ఈ పరిస్థితి సైనిక తిరుగుబాటు లేదా పూర్తి సైనిక పాలన వైపు దారితీసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.అయితే, సైనిక పాలన అంతం కావడం లేదా కొత్తగా ఏర్పడడం అనేది పూర్తిగా రాజకీయ పార్టీల సహకారంపై, అంతర్జాతీయ ఒత్తిళ్లపై ఆధారపడి ఉంటుంది. గతంలో సైన్యం నిరసనకారులను అణచివేయకుండా హసీనాను తప్పించడంలో సహాయపడిన చరిత్ర ఉంది, కానీ ప్రస్తుతం సైన్యం యూనిస్‌ను వ్యతిరేకిస్తూ ఎన్నికల ఒత్తిడి చేయడం వివాదాస్పదంగా మారింది యూనిస్ రాజీనామా ఊహాగానాలు కేవలం ఒత్తిడి కారణంగానే కాక, రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చు. ఆయన నోబెల్ గ్రహీతగా, అంతర్జాతీయ సమాజంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి. రాజీనామా బెదిరింపు ద్వారా ఆయన రాజకీయ పార్టీలను, సైన్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇది విఫలమైతే, యూనిస్ స్థానంలో కొత్త నాయకత్వం లేదా సైనిక జోక్యం అనివార్యం కావచ్చు. సైన్యం అధికారం చేపడితే, తాత్కాలిక స్థిరత్వం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ చరిత్రలో సైనిక పాలనలు (1975, 1982, 2007) ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచాయి. ప్రస్తుతం సైన్యం ఎన్నికల డిమాండ్ చేస్తున్నా, దాని ఉద్దేశాలపై అనుమానాలు ఉన్నాయి. జనరల్ వకార్ రాజకీయ లక్ష్యాలు కలిగి ఉండొచ్చనే ఊహాగానాలు కూడా ఉన్నాయి. బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో అమెరికా, చైనా, భారత్ వంటి దేశాల పాత్ర కూడా కీలకంగా ఉంది. యూనిస్ సైనిక సలహాదారు అమెరికా రాయబారితో చర్చలు జరపడం సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించింది. షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందడం, చైనాతో యూనిస్ సన్నిహిత సంబంధాలని ఆరోపించడం భౌగోళిక రాజకీయాలను సంక్లిష్టం చేస్తోంది. చివరిగా...మహమ్మద్ యూనిస్ ఒక ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన వ్యక్తి అయినప్పటికీ, రాజకీయ నాయకత్వంలో ఆయన ఎదుర్కొంటున్న సవాళ్లు ఆయన అనుభవ లేమిని సూచిస్తున్నాయి. రాజకీయ పార్టీలను ఏకం చేయడం, సైన్యంతో సమన్వయం కుదర్చడం వంటి అంశాల్లో ఆయన విఫలమవుతున్నారు. రాజీనామా బెదిరింపు ఒక వ్యూహంగా ఉపయోగపడవచ్చు, కానీ ఇది సైన్యం జోక్యానికి దారితీస్తే, బంగ్లాదేశ్ మరోసారి అస్థిరతలోకి జారిపోయే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితి నుంచి బయటప డాలంటే, రాజకీయ పార్టీలు, సైన్యం, పౌర సమా జం మధ్య సమన్వయం అవసరం. యూనిస్ లేదా సైన్యం ఎవరు నాయకత్వం వహించినా, పారదర్శక ఎన్నికలు, ప్రజలకు భద్రత కల్పించడంపై దృష్టి



**-డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్ 9849328496**

# మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఆరోపణల అపశృతి





తెలంగాణ రాష్ట్ర రాజధానిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న 72వ 'మిస్ వరల్డ్' పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ అయిన అందగత్తె మిల్లా మాగీ పోటీల నిర్వహణకు సంబంధించి సంచలన ఆరోపణలు చేస్తూ పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించి ఇంగ్లాండ్‌కు వెళ్లి పోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టిందని వింటున్నాం. పోటీల నుంచి ఒక దేశ అందగత్తె మధ్యలో తమను అవమాన పరిచారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ పోటీల నుంచి వైదొలగడం గత 74 ఏండ్ల మిస్ వరల్డ్ పోటీల చరిత్రలో తొలిసారి అంటున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వాహకులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీ ఎత్తున ఏర్పాట్లు చేయడం, వారికి మన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపదలు, తెలంగాణ ప్రత్యేకతలను పరిచయం చేయడానికి భారీ ఏర్పాట్లు చేసి అమలు పరిచారు. మిల్లా మాగీ ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారితో పాటు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ కూడా లోతైన విచారణ జరిపి మిస్ ఇంగ్లాండ్ చేసిన ఆరోపణలను కొట్టి పారేశారు.

**తీవ్ర ఆరోపణలు చేస్తూ పోటీ నుంచి వైదొలగిన మిస్ ఇంగ్లాండ్:**

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి, విదేశీయులు, పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయని కూడా భావించడంతో జరిగింది. ఐరాస-యునెస్కో వారసత్వ సంపదగా పేరొందిన రామప్ప దేవాలయ పర్యటనలో అందగత్తెల కాళ్లను నిర్వహకులు కడిగారంటూ, అది తెలంగాణకే అవమానకరం అంటూ కూడా విమర్శలు గుప్పించడం చూసాం. వివిధ దేశాల అందగత్తెలకు నాగార్జునసాగర్, చార్మినార్, లాల్ బజార్, చౌమల్లా ప్యాలెస్, వరంగల్ కోట, రామోజీరావు ఫిలిం సిటీ లాంటి ప్రఖ్యాత దర్శనీయ ప్రదేశాలను చూపించడం జరిగింది. 16 మే 2025 రోజున హైదరాబాదులో నిర్వహించిన డిన్నర్ సమావేశంలో ప్రతి టేబుల్‌కు ఆరు కుర్చీలు ఏర్పాటు చేసి ఒక్కొక్క టేబుల్ వద్దకు ఇద్దరు అందగత్తెలు చేరి అక్కడ కూర్చున్న స్పాన్సరర్స్‌ను సంతోషపెట్టే విధంగా ప్రవర్తించమని బలవంతం చేశారంటూ మిల్లా మాగీ ఆరోపణలు చేయడం చూస్తున్నాం. వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించి అందరు పోటీదారుల అభిప్రాయాలు తీసుకోగా, అలాంటి ఏ అవమానం జరగలేదని తెలపడం గమనార్హం. ఇంగ్లాండ్‌కు చేరిన మిల్లా మాగీ అక్కడి పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమను వేశ్యలుగా చూశారని తెలుపడం కొసమెరుపు.

**ఆరోపణల్లో వాస్తవం లేదంటున్న మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్:**

ఆ సమావేశంలో 24-ఏండ్ల మిల్లా మాగీ కూర్చున్న టేబుల్‌పై ఒక ఐఏఎస్ అధికారి, ఆయన అర్ధాంగి, కోడలు, మరో మహిళ మాత్రమే కూర్చున్నారని తర్వాత జరిపిన విచారణలో తేలింది. పోటీల్లో పాల్గొంటున్న అందగత్తెలను కోతుల వలె ఆడించే ప్రయత్నాలు చేశారని కూడా తీవ్ర ఆరోపణలు చేయడం జరిగింది. 07 మే 2025 రోజు హైదరాబాదుకు చేరిన మిల్లా మాగీ తనకు ఇష్టమైన సిపిఆర్ (కార్డియోపల్మొనరీ రిససిటేషన్) అవగాహన చేయాలని తపన పడినట్లు, దానికి తగిన ప్రాధాన్యం దొరకనందున ఇలాంటి ఆరోపణలు చేసి పోటీ నుంచి తప్పుకుందని అంటున్నారు. పోటీలను నిర్వహించే ఒక మహిళా అధికారి తన దృష్టిని ఆకర్షించడానికి తన ముఖం సమీపాన రెండు చేతులతో చప్పట్లు కొట్టిందని, ఇది తనకు అవమానకరంగా ఉందని కూడా తెలపడం గమనించాం. మిల్లా మాగీ చేసిన తీవ్ర ఆరోపణలను "మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్" కూడా కొట్టిపారేస్తూ, ఆమె కుటుంబ సమస్యల (తల్లి అనారోగ్యం) వల్ల పోటీ నుంచి తప్పుకుందని స్పష్టం చేసారు. పోటీల నుంచి మాగీ తప్పుకోవడంతో ఆమె స్థానంలో తొలి రన్నర్‌అప్‌గా నిలిచిన చార్లొట్టే గ్రాంట్ పోటీల్లో పాల్గొంటున్నదని నిర్వాహకులు తెలపడం హర్షదాయకం. 31 మే 2025 రోజున జరిగే ఫైనల్ పోటీలను 180 దేశాల ప్రజలు ప్రత్యక్ష ప్రసారంలో చూస్తారని నిర్వాహకులు తెలుపుతున్నారు. భారత్‌లో మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించడం అదే తెలిసాయి కాదని, గతంలో రెండు సార్లు వీటిని నిర్వహించిన అనుభవం భారత్‌కు ఉందని నిర్వాహకులు తెలపడం సముచితంగా ఉన్నది. గతంలో 2023లో ముంబాయ్‌లో, 1996లో బెంగుళూరులో మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుసుకోవాలి.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

# మే 29న... ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. మనిషి బతకడానికి తిండి అత్యవసరం. అయితే తిన్న తిండి జీర్ణం కావడం అతి ముఖ్యం. అందుకే ఎలాంటి ఆహారం తినాలి? ఎంత తినాలి? అదెంత శుభ్రంగా ఉండాలి? ఉప్పు, కారం వంటి వాటితో పాటు ఎంత మోతాదులో ఆహారం తీసుకోవాలి? అనే అంశాలపై కనీస అవగాహన ఉండి తీరాలి. ఆరోగ్యానికి ఆహారమే పునాది. రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించాలి. చాలావరకు జబ్బులకు గతి తప్పిన ఆహార అలవాట్లే కారణం. భోజనం చేసేటప్పుడు ప్రశాంతంగా ఉండాలి. భోజనం మీదే దృష్టి పెట్టి, రుచిని ఆస్వాదిస్తూ తినాలి. బాగా నములుతూ, నెమ్మదిగా తినాలి. పూర్తిగా నమలి తింటే ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు సరిగా ఒంట పడతాయి. ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ సమతులంగా ఉండేలా చూసుకోవాలి. రోజుకు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తినాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు. వీటిల్లో 150 గ్రాముల పండ్లు, 250 గ్రాములు కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మనిషి ఆరోగ్యం జీర్ణ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. కొవ్వు పదార్థాలు కాకుండా, ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా జీర్ణ క్రియ సమస్యలు మటుమాయం అవుతాయి. గుండె, ఎముకల ఆరోగ్యం, శరీరంలోని మిగిలిన భాగాల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం వెనుక జీర్ణ వ్యవస్థ పనితీరు చాలా ముఖ్యం. ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే , జీర్ణవ్యవస్థలో ప్రధానమైన కాలేయం ను జాగ్రత్త గా కాపాడు కోవాలి. జీర్ణ వ్యవస్థలో వచ్చే మార్పుల ద్వారా గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యల వల్ల గుండె మంట, కడుపు నొప్పి, అతిసారం, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు కలిగే అవకాశం ఉంటుంది. చిరు తిండ్లు, ఘాటైన ఆహారం అధిక కెఫిన్, పంచదార సేవనం, తదితర అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఉదర నాళంలో సమస్యలు వస్తాయి. అధిక కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పేగుల గీతలలో మార్పులు కలిగించి ఉదర నాళంలో కణితులు ఏర్పడే అవకాశం కలుగుతుంది. ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల, ఐబిడి, హెమరాయి, మలబద్ధం కలిగిన వ్యాధులను నివారించ వీలు కలుగుతుంది.

ఐరాస శాంతి పరిరక్షకుల

# త్యాగాలు మరువలేనివి !

**(29 మే "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, పర్యావరణ విపత్తులు వ్యాపించిన సంధి కాలంలో మనం ఉన్నాం. ఇలాంటి సంక్షోభ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం. ప్రమాదకర, ప్రాణాపాయ దుస్థితుల్లో చావు, బతుకుల మధ్య బతుకులు ఈదుస్తున్న పిల్లలు, మహిళలు, సామాన్య ప్రజలను ఆదుకోవడానికి ఐరాస చొరవతో శాంతి పరిరక్షణకు దళాలను (పీస్‌కీపర్స్) ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూల సంక్షోభ మంటల్లో చిక్కుకున్న అభాగ్యులను ఆదుకోవడం 29 మే 1948 నుంచి ప్రారంభమైంది. ఈ మహత్తర కార్యక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 29 మే రోజున ప్రపంచదేశాలు "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్ ఇతివృత్తంగా "శాంతి పరిరక్షకుల భవిష్యత్తు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరిగింది. శాంతి పరిరక్షణ దళాల్లో ఎంపిక చేసిన పౌరులు, మిలటరీ, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఐరాస దాదాపు 77 శాంతి పరిరక్షణ దళాలను వివిధ సంక్షోభ ప్రాంతాలకు పంపించడా జరిగిందని గమనించాలి.

**శాంతి పరిరక్షకుల త్యాగాలు మరువలేనివి:**

అత్యంత ప్రమాదకర వాతావరణాల్లో ప్రాణాలకు తెగించి అమూల్య సేవలను అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలను గుర్తించడంతో పాటు తమ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన త్యాగధనులను గుర్తు చేసుకోవడానికి ఈ వేదిక వినియోగపడుతున్నది. నేటికీ 68,000 శాంతి పరిరక్షకులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను విస్తరించడా జరుగుతోంది. అదే విధంగా ఇప్పటి వరకు దాదాపు 4,400 మంది శాంతి పరిరక్షకుల విధి నిర్వహణలో తమ ప్రాణాలను సహితం కోల్పోయారు. చావు కోరల్లో చిక్కుకొని బిక్కు బిక్కున జీవితాలు గడుపుతున్న అభాగ్యులకు ఆశా దీపాలుగా శాంతి పరిరక్షకులు నిలుస్తున్నారు. లైబేరియా, నమీబియాల నుంచి కాంబోడియా వరకు ఆకలి కోరల్లో చిక్కిన బడుగు జీవులకు ఆపన్నహస్తం అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలు గాజా, ఉక్రెయిన్ లాంటి యుద్ధ క్షేత్రాలకు చెందిన ప్రజలు/పిల్లలు/మహిళలకు కూడా శాంతి పరిరక్షక దళాలు గొడుగులు పట్టడం చూస్తున్నాం. మన పరిసర పౌర సమాజంలో కూడా ఆకలి కోరల్లో చిక్కి అలమటిస్తున్న అభాగ్యుల ఎందరో ఉన్నారని గమనించి మనం కూడా అవసరార్థులకు చేయూతను ఇవ్వడానికి ప్రయత్నాలు చేద్దాం. కొన ఊపిరిలో ఉన్న జీవచ్ఛవాలకు ఊపిరి పోద్దాం. నిత్యజీవితంలో మనం కూడా శాంతి పరిరక్షకులమని చేతల్లో రుజువు చేసుకుందాం.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

## 12 లక్షలు లంచం డిమాండ్

### -ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి

**రంగారెడ్డి:** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

## పోలీస్ కస్టడీకి నందిగం సురేశ్

### -అదుపులోకి తీసుకున్న తూళ్లూరు పోలీసులు

**గుంటూరు :** టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్న వైసిపి నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్ ను పోలీసులు బుధవారం కస్టడీలోకి తీసుకున్నారు. మంగళగిరి కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం తుళ్లూరు పోలీసులు ఆయనను మూడు రోజుల పాటు- తమ కస్టడీలో ఉంచుకుని విచారించనున్నారు. గుంటూరు జిల్లా సబ్ జైలులో రిమాండులో ఉన్న నందిగం సురేశ్ ను విచారణ నిమిత్తం తుళ్లూరు పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాబోయే మూడు రోజుల పాటు- లోతుగా ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. నందిగం సురేశ్ ను మే 18వ తేదీ సాయంత్రం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం, న్యాయమూర్తి ఆయనకు జూన్ 2వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, గతంలో ఓ మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ మూడు నెలల పాటు- జైలు జీవితం గడిపారు. ఇటీ-వలే ఆయన ఆ కేసులో బెయిల్ పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

## బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల

**బాసర :** ఆర్జీయూకేటీ- బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద విద్యార్థులు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నోటిఫికేషన్ వివరాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఆర్ జి యు కే టి. ఏసి. ఇన్ వెబ్ సైట్ ను సందర్శించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కళ్లుగప్పి రిమాండ్ ఖైదీ పరార్

**జగిత్యాల :** పోలీసులను ఓ రిమాండ్ ఖైదీ బురడీ కొట్టించాడు. కోర్టు ఆవరణలో కుటుంబసభ్యులతో మాట్లాడుతూనే.. పోలీసుల కండ్లుగప్పి పరార య్యాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబసభ్యులను వివరాలు అడిగి పలు ప్రాంతాల్లో వెతుకుతున్నారు. కస్టడీ నుంచి ఖైదీ తప్పించుకోవడం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల సబ్ జైలులో పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జున్ను ప్రసాద్ రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన కేసుల్లో అరెస్ట్ అయి జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవలే అతడిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. జగిత్యాల సబ్ జైలులో ఉన్న ప్రసాద్‌ను విచారణలో భాగంగా మంగళవారం కొడిమ్యాల పోలీసులు పీటీ- వారెంట్‌తో తీసుకెళ్లి జగిత్యాల కోర్టులో హాజరుపర్చారు. కేసు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడు ప్రసాద్‌కు రిమాండ్ విధించారు.

## లిఫ్టులో ఇరుక్కున్న కుమారుడు

### -తట్టుకోలేక గుండెపోటుతో తండ్రి మృతి

**భోపాల్ :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. కుమారుడు లిఫ్ట్‌లోఇరుక్కుపోవడంతో తనని కాపాడుకోలేననే భయంతో తండ్రి గుండెపోటుతో మృతి చెందారు. భోపాల్‌లోని జత్కేడి ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో రిషిరాజ్ భట్నాగర్(51) తన భార్య, పిల్లలతో నివసిస్తున్నారు. సోమవారం కుమారుడిని వెతుక్కుంటూ కిందకు వచ్చారు. కుమారుడు కనిపించడంతో అతన్ని ఇంటికి వెళ్లమని సూచించగా.. ఎనిమిదేళ్ల పిల్లాడు లిఫ్ట్(ం÷బిష) ఎక్కాడు. వెంటనే పవర్‌కట్ కావడంతో లిఫ్ట్‌లో ఆ పిల్లాడు ఇరుక్కుపోయాడు. దీంతో రిషిరాజ్ తీవ్ర ఆందోళనకు గురి కావడంతో అయనకు గుండెపోటు వచ్చింది. కొన్ని నిమిషాల్లో పవర్ రావడంతో పిల్లాడు సురక్షితంగా బయటకు వచ్చాడు. అయితే అప్పటికే పడిపోయిన రిషిరాజ్‌ను అపార్ట్‌మెంట్ వాసులు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రిషిరాజ్‌ను పరీక్షించిన వైద్యులు ఆయన మృతి చెందినట్లు- నిర్ధారించారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు మేలు

### -దేశంలో సంస్కరణలు ప్రవేశ పెట్టిన ఘనత బాబుదే

### -మహానాడులో విద్యుత్ సంస్కరణలపై గొట్టిపాటి తీర్మానం

**కడప :** దేశంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులపై మహానాడులో మంత్రి గొట్టిపాటి తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1998లో విద్యుత్ రంగ సంస్కరణలను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ యే.. ఏపీను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నేత కూడా చంద్రబాబేనని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు.. కానీ, వైసీపీ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అయితే, పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర హీనుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించాడు. తన అనుయాయులను దోచిపెట్టి విద్యుత్ రంగంపై రూ.1.29 లక్ష కోట్లు- భారం మోపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.. 17 మంది సీఎంలు రూ. 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చితే.. అందులో 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రధాన మంత్రి కార్యక్రమంలో పెట్టుబడిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి ఆకట్టుకున్న ఒకే నాయకుడు చంద్రబాబు.. 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుంది.. రైతులకు పగటి పూటే నాణ్యమైన ఉచిత విద్యుత్ ను మా ప్రభుత్వం అందిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యుత్ వినియోగదారుడిని, ఉత్పత్తిదారునిగా మా ప్రభుత్వం మార్చుతుందని గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఇక, రూ. 65 వేల కోట్లతో రిలయన్స్ 500 సీబీజీ ప్లాంట్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. ఈ సీబీజీ ప్లాంట్ల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాము.. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో సోలర్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాయి.. పూడిమడకలో 1,200 ఎకరాల్లో కిఈ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ హైడ్రోజన్ హాబ్ ను ఏర్పాటు చేస్తుంది అన్నారు. 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని సుమారు 57 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని మంత్రి గొట్టిపాటి అన్నారు.

## పంటనష్టపోయిన రైతులకు ఊరట

### -పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగండ్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

# రాజ్యసభకు కమలహాసన్ ఖరారు

**చెన్నై :** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎమ్) పార్టీ అధినేత , ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకేఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం.షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి. విల్సన్, వైగో ఎగువసభ పదవీ కాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్ఎల్ఎలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే , కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే.



ఒప్పందంలో భాగంగా రాష్ట్రం లోని 39 లోక్‌సభ స్థానాలు , పుదుచ్చేరి లోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువ సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వం లోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు- చేసినట్టు- తెలిపారు. అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించు కోవాలని భావిస్తే అది బీజేపీ, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. బీజేపీ ప్రస్తుతం అన్నాడిఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరు పార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

# సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

### హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్

**న్యూఢిల్లీ :** సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక



ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు- బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు- యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

### -కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే

**హైదరాబాద్ :** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసిని



గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానష్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు.ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

### -భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు

### -పాలకులు చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు

**ముంబై :** ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలా కుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నె ర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయ వాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి.



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోన్రూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి. ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద్రప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం... ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం.

# పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

అనేక మలుపులు తిప్పింది ఎవరో వీరికు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు- విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద వీరి ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు- మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే వీరి ఆటలు సాగవు. సోషల్ వీరిడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

**టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు**


అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక



జరుగుతుంది. టీ-డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని-కై-న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు- ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు- మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు

- మరో ఇద్దరికి పాజిటివ్‌గా గుర్తింపు



**విజయవాడ, మే28(నినాదం న్యూస్):** కరోనా వైరస్ మరోసారి కలవరపెడుతోంది.. ప్రపంచవ్యాప్తంగా విజృంభించి.. ఎన్నో లక్షలమంది ప్రాణాలు తీసిన ఈ వైరస్.. మరోసారి విరుచుకుపడుతోంది.. అయితే ఈ కొత్త వేరియంట్ డేంజర్కాదని వైద్యులు అంటున్నా, జాగ్రత్తగా ఉండాల్సిందేనని సూచిస్తున్నారు. దేశవ్యాప్తంగా క్రమంగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది.. ఇప్పటికే పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటిపోయినట్టు- అధికారిక లెక్కలే చెబుతున్నాయి.. అయతే, ఏపీలోనూ కోవిడ్ 19 కేసులు వెలుగు చూస్తున్నాయి.. రాష్ట్రంలో తాజాగా, మరో మూడు కరోనా పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షల అనంతరం ఏలూరుకు చెందిన భార్యాభర్తలకు కరోనా సోకినట్లుగా తేల్చారు వైద్యులు.. మరోవైపు, తెనాలికి చెందిన 83 ఏళ్ల వృద్ధుడు కరోనా బారినపడ్డారు. వృద్ధుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఇద్దరికి కరోనా నిర్ధారణ కాగా, దేశవ్యాప్తంగా కేసులు వెయ్యి దాటినట్టు- అధికారులు వెల్లడించారు. అయితే, కరోనా బారినపడకుండా.. ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు..

## బంగాళాఖతంలో బలపడిన అల్పపీడనం



**విశాఖపట్నం, మే28(నినాదం న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఎన్టీఆర్‌ది అజరామర చరిత్ర

- నివాళులర్పించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



**అమరావతి, మే28(నినాదం న్యూస్):** దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని అన్నారు. త్రికరణ శుద్ధితో చేసే ఏ కార్యమైనా సత్ఫలాన్ని ఇస్తుందని తాను విశ్వసిస్తానని.. అటువంటి త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. మనసు, మాట, కర్మ మూడు అంశాలు సమన్వయం చేసుకొంటూ పని చేయడం ఆయనలో తాను గమనించానని, అందుకే వేషం వేసినా, రాజకీయం ఆచరించినా, ప్రజాసేవ చేసినా ఎన్టీఆర్ సత్ఫలితాలను సాధించారని కొనియాడారు. నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనాదక్షునిగా.. చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత్ర ఆయనదని.. ఈరోజు ఆ మహామనిషి, కళా ఋషి జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి అర్పిస్తున్నానని పవన్ కల్యాణ్ అన్నారు.

## సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు



బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు-గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## ఎన్‌టీఆర్‌కు టిడిపి నేతల ఘననివాళి

- రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది ప్రత్యేక ముద్ర
- తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అశోక గజపతి



**కడప, మే28(నినాదం న్యూస్):** సాటిలేని చరిత్ర ఎన్టీఆర్‌దని.. ఆయన నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని తెదేపా సీనియర్ నేత అశోక్‌గజపతి రాజు అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా మహానాడులో నేతలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. యుగపురుషుడికి నివాళి తీర్మానాన్ని అశోక్‌గజపతిరాజు ప్రవేశపెట్టగా.. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, చినరాజప్ప బలపరిచారు. ఎన్టీఆర్‌తో కలిసి రాజకీయ ప్రయాణం నా అదృష్టం. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా కొనసాగుతూనే ఉంటుంది. ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా చంద్రబాబు భయపడలేదు. తెదేపా కుటుంబ పెద్దగా చంద్రబాబు నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అశోక్‌గజపతి రాజు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మహోన్నత శిఖరంపై నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు జాతి చరిత్రను తిరగరాసి వెలుగులు నింపిన మహనీయుడు ఆయన అని మంత్రి పయ్యావుల కేశవ్ నివాళి అర్పించారు. సినీ రంగంలో రారాజుగా విరజిల్లుతూ రాజకీయాల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ మేరకు దివంగత నేతకు ఆయన నివాళి అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆదర్శ నేత అని ఆయన ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం తపించారని అన్నారు. అలాంటి ఆశయాలను నాయకులు కొనసాగించాలన్నారు. తెలుగుజాతికి ఇవాళ పర్వదినమని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభ చూపారని కొనియడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు. బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలన్నారు. కొందరికే పరిమితమైన అధికారాన్ని సామాన్యుల వద్దకు తీసుకువచ్చారన్నారు. తెలుగు జాతికి సేవ చేయాలని సినీ రంగాన్ని విడిచి పెట్టి ఎన్టీఆర్ రాజకీయంలోకి వచ్చారనిమంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సిని రంగంలో తెలుగు జాతికి ఎన్టీఆర్ మంచి పేరు తెచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అచ్చెన్నాయుడు, పలువురు టీడీపీ నేతలు నివాళర్పించారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాజకీయలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో చైతన్యం తెచ్చారని తెలిపారు. ఆనాడు జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను ఏకం చేసి పోరాటం చేసిన ఘనత ఎన్టీఆర్‌దని గుర్తుచేశారు.బడుగు బలహీన వర్గాలకు అవకాశం ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వెల్లడించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని కొనియాడారు. వికేంద్రీకరణ, ఫెడరల్ వ్యవస్థ బలోపేతం కోసం పనిచేశారన్నారు. నేషనల్ ఫ్రంట్‌తో కేంద్రంలో ప్రత్యామ్నాయం తీసుకువచ్చారన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ పెద్దపీట వేశారని, కిలో బియ్యం రూ. 2కే ఇచ్చారని కొనియాడారు. రైతు రుణాలు రద్దు, రూ.50కే హార్స్ పవర్ కరెంట్ అందజేసిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు.

## లోకేశ్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాలి

- మహానాడులో ధూళిపాళ్ల, పయ్యావుల డిమాండ్




**కడప, మే28(నినాదం న్యూస్):** మంత్రి నారా లోకేశ్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాలంటూ డిమాండ్ ముందుకు వచ్చింది. కడపలో జరుగుతోన్న మహానాడు వేదికగా నారా లోకేష్‌కు కీలక పదవి ఇవ్వాలని పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర ప్రతిపాదించారు. నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని తాము మినీ మహానాడులో తీర్మానించామని సీఎం చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ధూళిపాళ నరేంద్ర చెప్పారు. పార్టీలోని వారంతా కోరుకుంటున్న విధంగా నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు ధూళిపాళ నరేంద్ర విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టాలని తెలుగుదేశం పార్టీలో ఏకాభిప్రాయం వ్యక్తమవుతుంది. అందులోభాగంగా పార్టీలోని సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోపాటు- పలువురు నేతలు ఇదే విషయాన్ని బుధవారం మహానాడు వేదికగా స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేశ్ తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలని పార్టీ కార్యకర్తల నుంచి డిమాండ్ వస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కార్యకర్తలతో పాటు- నేతలంతా ఇదే కోరుకుంటున్నారని చెప్పారు. లోకేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలన్నది ఇప్పుడు అత్యవసరం అన్నారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఇది సహేతుకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కడపలోని 'మహానాడు' ప్రాంగణంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. పార్టీ జాతీయ అధ్యక్ష్యుడిగా మరోసారి సీఎం చంద్రబాబు నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఆ క్రమంలో నారా లోకేశ్‌ను సైతం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికే నారా లోకేశ్.. ప్రజా క్షేత్రంలోనే కాదు.. మంత్రిగా కూడా సక్సెస్ అయ్యారని పార్టీ కేడర్ సైతం స్పష్టం చేస్తుంది. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ స్థానం నుంచి నారా లోకేశ్ విజయం సాధించారు. అనంతరం చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో అత్యంత కీలమైన విద్య, ఐటీ-శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అదీకాక.. 2023 జనవరి 27వ తేదీన నారా లోకేశ్.. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. ఈ యాత్ర ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజా క్షేత్రంలో లోకేశ్ పరిణితి చెందిన నాయకుడిగా ప్రజల నుంచి మన్ననలు అందుకున్న విషయం విదితమే.

# గోదావరి వృథా జలాలు వాడుకుంటే తప్పేంటీ

- చివరి రాష్ట్రం కావడంతోనే వాడుకోవాలని నిర్ణయం
- బనకచర్లపై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం
- నదుల అనుసంధానంతో తెలంగాణకు కూడా మేలు
- కడప మహానాడు వేదికపై చంద్రబాబు వ్యాఖ్యలు

**కడప, మే28(నినాదం న్యూస్):** వృధాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి



జలాలను వాడుకుంటే వచ్చే నష్టమేంటని సిఎం చంద్రబాబు అన్నారు. వృధా జలాలను వినియోగంలోకి తేవాలన్న లక్ష్యం మేరకు బనకచర్ల ప్రతిపాదనలు చేశామని, అయితే దీనిపై బిఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీ-డీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళ్లు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని హత్య చేసి ఆ నింద మనపై మోపాలని చూశారని అయితే తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఒత్తడి అధిగమించాలంటే యోగా తప్పనిసరి

- ఎందరో వచ్చి నేర్చుకుని వెళ్తున్నారు
- విశాఖలో అంతర్జాతీయ యోగా నిర్వహణ
- యోగాపై మంచి పాటరాస్తే బహుమతి ఇస్తానన్న సీఎం



**కడప, మే28(నినాదం న్యూస్):** అభివృద్ధి చెందిన దేశాల్లోనూ యోగా వారి జీవితాల్లో భాగమైందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎంతోమంది మన దేశానికి వచ్చి యోగా నేర్చుకుని తమ దేశాల్లో అమలు చేస్తున్నారని చెప్పారు. కడపలో రెండో రోజు మహానాడులో సీఎం మాట్లాడారు. ఒత్తిడిని అధిగమించాలంటే యోగా తప్పనిసరి. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా నెలగా నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ నుంచి భీమునిపట్నం వరకు 25కి.మీ పరిధిలో 5 లక్షల మందితో యోగా చేయబోతున్నాం. ఒకే ప్రాంతంలో 5లక్షల మందితో ఇలా చేయడం గిన్నిస్ రికార్డు కాబోతోంది. ఆరోజు రాష్ట్రం మొత్తం 2 కోట్ల మంది యోగా చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. కనీసం 20 లక్షల మంది యోగా సర్టిఫికేషన్లు తీసుకోవాలి. ఏకాగ్రత పెంచుకునేందుకు అందరూ చేయాలి. యోగాపై మంచి పాట రాస్తే బహుమతి ఇస్తాం అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇకపోతే విశాఖ యోగాకు ప్రధాని మోడీ రాబోతున్నారని అన్నారు. దీనిని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నామని అన్నారు.

## యువగళం పాదయాత్రపై పుస్తకం

- మహానాడు వేదికపై ఆవిష్కరించిన చంద్రబాబు

**కడప, మే28(నినాదం న్యూస్):** వైకాపా అరాచక పాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'ద వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ మహానాడు వేదికపై జరిగింది. తొలి ప్రతిని యువనేత నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు- లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాలను మలుపుతిప్పింది. 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు- 3,132 కి.మీ మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైకాపా ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు.. యువనేత లోకేశ్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

## ఏడాదిలోపే ఎన్నో పనులు చేసి చూపాం

- రాజకీయ తీర్మానంలో రామ్మోహన్‌నాయుడు

**కడప, మే28(నినాదం న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతి ఏడాదిలోపే సాధ్యం చేసి చూపామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలు, బడుగు బలహీనవర్గాల కోసం పుట్టిన పార్టీ తెదేపా. ఎన్టీఆర్ పార్టీని స్థాపించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యువత, చదువుకునే వారిని ప్రోత్సహించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' సహా ఏ మూల సిద్ధాంతాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో.. ఆ విధానాలను సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. ఆటంకాలు లేకుండా తెదేపా, జనసేన, భాజపా పార్టీలు కూటమి ప్రభుత్వాన్ని పటిష్ఠంగా నడుపుతున్నాయి. సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే మొదలయ్యాయి. తెదేపా హయాంలో పీపీపీ విధానంలో విమానాశ్రయాల నిర్మాణం చేపడుతున్నాం. ల్యాండ్ పూలింగ్ విధానం తీసుకొచ్చింది చంద్రబాబు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ విధానానికి శ్రీకారం చుడుతున్నారు. కోటి మంది సభ్యత్వాలు కలిగిన ఏ-కై-క ప్రాంతీయ పార్టీ తెదేపా. ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది. సంక్షోభాలను ఎదురొడ్డి విజయవంతంగా ముందుకు సాగింది' అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## విద్యుత్ సంస్కరణలకు చంద్రబాబు రోల్‌మోడల్


- ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్రశంసలు



**కడప, మే28(నినాదం న్యూస్):** వైకాపా ప్రభుత్వ విధానాలు నచ్చక ఎదిరించి పోరాడానని తెదేపా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుతో పాటు- పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భుజం తట్టి ప్రోత్సహించారని.. తెదేపా కుటుంబం తనను అక్కున చేర్చుకుందని గుర్తుచేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్‌కు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించి.. కార్యకర్తల ఆకాంక్షలను నెరవేర్చాలని కోటంరెడ్డి కోరారు. వైకాపా దుర్మార్గాలకు ప్రజలంతా భయపడుతున్న రోజుల్లో నిర్బంధాలు, నిషేదాజ్ఞలను లోకేశ్ లెక్కచేయకుండా కార్యకర్తల భుజం తట్టి ప్రోత్సహించారన్నారు.కడపలో నిర్వహిస్తున్న మహానాడులో విద్యుత్ సంస్కరణల తీర్మానంపై కోటంరెడ్డి మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలకు చంద్రబాబు రోల్ మోడల్ అని కోటంరెడ్డి కొనియాడారు. ఈ విషయం తాను చెప్పింది కాదని.. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. ఈ అంశంలో రాజకీయ ప్రత్యర్థులు సైతం చంద్రబాబును అభినందించక తప్పదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను 17 మంది ముఖ్యమంత్రులు పాలిస్తే 16 మంది హయాంలో విద్యుత్ ఉత్పాదన 5వేల మెగావాట్లు- మాత్రమే ఉందని చెప్పారు. చంద్రబాబు హయాంలో 16వేల మెగావాట్ల ఉత్పత్తి జరిగిందని వివరించారు. దీన్ని బట్టి విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని చెప్పొచ్చన్నారు. వైకాపా విధానాలతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిన పెట్టారని కోటంరెడ్డి అన్నారు. ఆయన కాకుండా వేరే వ్యక్తి సీఎంగా ఉండి ఉంటే ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి తలెత్తేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు- పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం అంతర్జాతీయ స్థాయిలో పెట్టు-బడులు తీసుకొస్తున్నారని కోటంరెడ్డి చెప్పారు.

## విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు మేలు

- దేశంలో సంస్కరణలు ప్రవేశ పెట్టిన ఘనత బాబుదే
- మహానాడులో విద్యుత్ సంస్కరణలపై గొట్టిపాటి తీర్మానం



**కడప, మే28(నినాదం న్యూస్):** దేశంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులపై మహానాడులో మంత్రి గొట్టిపాటి తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1998లో విద్యుత్ రంగ సంస్కరణలను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ యే.. ఏపీను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నేత కూడా చంద్రబాబేనని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు.. కానీ, వైసీపీ హాయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అయితే, పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర హీనుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించాడు. తన అనుయాయులను దోచిపెట్టి విద్యుత్ రంగంపై రూ.1.29 లక్ష కోట్లు- భారం మోపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.. 17 మంది సీఎంలు రూ. 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చితే.. అందులో 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రధాన మంత్రి కార్యక్రమంలో పెట్టుబడిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి ఆకట్టుకున్న ఒకే నాయకుడు చంద్రబాబు.. 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుంది.. రైతులకు పగటి పూటే నాణ్యమైన ఉచిత విద్యుత్ ను మా ప్రభుత్వం అందిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యుత్ వినియోగదారుడిని, ఉత్పత్తిదారునిగా మా ప్రభుత్వం మార్చుతుందని గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఇక, రూ. 65 వేల కోట్లతో రిలయన్స్ 500 సీబీజీ ప్లాంట్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. ఈ సీబీజీ ప్లాంట్ల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాము.. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో సోలర్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాయి.. పూడిమడకలో 1,200 ఎకరాల్లో కిఈ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ హైడ్రోజన్ హాబ్ ను ఏర్పాటు చేస్తుంది అన్నారు. 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని సుమారు 57 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని మంత్రి గొట్టిపాటి అన్నారు.

# రైతులు ఆయిల్‌పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలి

- పంట లాభాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.
- పంటల మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు.
- సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి.
- బల్లేపల్లిలో పంటలను పరిశీలించిన కలెక్టర్





**ఖమ్మం, మే28 (నినాదం):** పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అనుకోకుండా వచ్చే వానాల వల్ల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం మండలాల్లో పర్యటించారు. బల్లేపల్లిలోని కుర్ర మహేష్ రైతుకు చెందిన పామాయిల్ పంటను స్థానిక రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పామాయిల్ పంట సాగు చేయాలనే ఆలోచన మొదట ఎలా వచ్చింది, పంటసాగుకు ఏలాంటిజాగ్రత్తలు చర్యలు పాటించారు. ఈ పంటల పైన సంతృప్తిగా ఉందా, మంచి దిగుబడి వచ్చిందా, ఇక్కడికి వచ్చిన ఇతర రైతులకు పామాయిల్ పంట వేసుకోవాలని ప్రోత్సహిస్తావా అంటూ మహేష్ తో కలెక్టర్ సంభాషించారు. 5ఎకరాలు పామాయిల్ పంట వేశాను అన్ని 4వ సంవత్సరంలో ఎకరానికి 4 టన్నుల చొప్పున పంట దిగుబడి వచ్చిందని, గిట్టుబాటు ధర మంచిగా ఉందని, తక్కువ నీరు, తక్కువ కూలీలతో పామాయిల్ మంచిగా ఉంటుందని మహేష్ రైతు వివరించారు. ఆయిల్ పామ్ తోటను రైతులతో కలిసి తిరుగుతూ అంతర పంటలు, ఇతర సమస్యలపై పంట పొలం గట్టు వద్ద రైతులతో కూర్చొని జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధికసంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు.ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాల లోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా అధికారులు ప్రోత్సహించాలని కలె క్టర్ తెలిపారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వంద ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా రైతుల వద్ద కొనుగోలు చర్యలు చేపడతామని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏపంట పండించాలనే అంశంపై విస్తృ తంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడిపై అవసరమైన సహా య, సహకారాలు, జిల్లా అధికారులు అంది స్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, హెచ్వో నగేష్, రఘునాధపాలెం ఎవో కిషోర్ బాబు, ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన రూరల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్):** హైదరా బాద్‌లో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవహార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షితో ప్రత్యేక సమావేశంలో నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సమావేశమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ అమలు చేస్తున్న విధి విధానాల గురించి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డితో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ మీనాక్షి నటరాజన్ ఏకాంతంగా సుదీర్ఘంగా చర్చించ చారు. నిజామాబాద్ జిల్లాలో, ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలాలలో,ప్రతిగ్రామా లలో వాడ వాడనా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరుతున్నా యనే విషయంపై చర్చించారు. ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం, ఉచిత 200 యూనిట్ కరెంటు, రైతు భరోసా, వరి పంట బోనస్, మహిళలకు ఉచిత బస్సు,500 రూపాయలకే సిలిండర్, వంటి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తెలియజేయాలని మీనాక్షి నటరాజన్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలని రూరల్ ఎమ్మెల్యే కి సూచించారు.

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



**నిజామాబాద్ ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని నిజామాబాద్ నార్త్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ అన్నారు. నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో హంగర్ ఫ్రీవరల్డ్ (ఆకలి లేని ప్రపంచం) నిర్మించాలన్నది సంస్థ ఛైర్మన్ ఎంపీ అహ్మద్ లక్ష్మణ్, అందుకు ఆ సంస్థ హంగర్ ఫ్రీ వరల్డ్ ఏర్పాటు చేసి సంవత్స రం అవుతున్నందున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ వో సంజయ్ గౌడ్ మాట్లాడుతూ సంస్థ యజమాని ఆకలి లేని ప్రపంచం కోసం ఆయన పాటు పడటం సంతోషించ దగిన విషయమేనని, ఆ సంస్థకు వచ్చిన లాభం నుంచి ఇటువంటి నిర్ణయం తీసుకో వడం ఉత్తమమైనదని అన్నారు. అదేవిధంగా అటవీ శాఖ అధికారి పర్యావరణ దినోత్స వం జూన్ 5న ఉన్నందున అందరూ ప్లాస్టిక్ వాడకండి తగ్గించాలని పర్యావం ణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్ర మంలో స్టోర్ ఇన్చార్జ్ అక్షయ్, ప్రశాంత్ మాట్లాడుతూ నిజామా బాద్ నగరంలో సంవత్సరం నుండి సుమా రు 400 మందికి ఆహారం, సాయంత్రం సమయంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాం తంలో అదేవిధంగా నగరంలోని నిరాశ్రయు లకు ఆహారాన్ని అందించడం జరుగుతుం దని అన్నారు. అంతేకాకుండా సంస్థకు వచ్చే లాభాలలో నుండి 2 శాతం కాకుండా 5 శాతం పేద ప్రజలకు, నిరుపేదలకు ఆహారం, విద్య వంటి వాటికి ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ కు సంబంధించిన ఉద్యోగస్తులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## వైరాలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**వైరా మే 28 (నినాదం న్యూస్)** వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు కలమ్మ తల్లి ముద్దుబిడ్డ ఆంధ్రుల ఆరాధ దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షుడు శ్రీ నందమూరి తారక రామారావు 13వ జయంతి సందర్భంగా, పార్టీ నేతలు కార్యకర్తలు. అభిమానులు సమక్షంలో వైరా మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మరియు మాజీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు, సురేందర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేయగా పార్టీ సీనియర్ నాయకులు మందలపూడి మధుసూదన్ రావు, మరియు కాంతారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు, అనంతరం పార్టీ పార్టీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల ఏసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు కిలార సురేందర్ మాట్లాడుతూ. ఎన్టీఆర్ తెలుగు ఆత్మ గౌరవం పట్ల తెలుగుజాతి ప్రపంచ పట్టాల్లో సృష్టించిన మహానీయుడు తెలుగుదేశం పార్టీ ఎన్నటికీ నిలిచి ఉండే విధంగా చేశారు. వైరా ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో ఎన్డీఏ తెలంగాణలో బాగా చేస్తుందని అధికారం వస్తుందని కావున వచ్చే సందర్భముగా ఎన్నికలు మన సొంతం అవుతాయని ప్రతి కార్యకర్త కంకణబద్ధులై ఉండి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి గుండ్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మందలపూడి మధుసూదన్ రావు, వైరా మండల తెలుగు యువత అధ్యక్షులు పత్తిపాటి సురేష్, తెలుగు మహిళా కార్యదర్శి స్రవంతి, నాయకులు వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ పంపి సతీష, ఉపాధ్యక్షులు అర్జున్ రావు, మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, ఉయ్యూరు అప్పారావు, మోహన్ రావు, ప్రతీపు వృద్ధాక్షల ఉపేందర్ రావ్, మురళి శేష నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**నిజామాబాద్ ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రసాద్ మాట్లాడుతూ "మోటారు వాహనాల చట్టం, ఆర్టీఏ నిబంధనల ప్రకారం కార్ల డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వేయడం నేరమన్నారు. ఇది ప్రజల భద్రతకు హానికరమని, బ్లాక్ ఫిల్మ్ వలన వాహనాలలో కూర్చున్నవారిని వెలుపల నుండి చూడలేకపోవడం వల్ల అనేక నేరాలు జరగుతున్నాయన్నారు. ప్రజలందరూ వాహనాలకు బ్లాక్ ఫిల్మ్ వాడకం నిషేదించాలని, ఎవరైనా బ్లాక్ ఫిల్మ్ వాడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ట్రాఫిక్ పోలీసులు ప్రజల్లో సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడానికి ఈ తరహా తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఆర్ వినోద్, ఆర్ఎస్సై సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మదన్‌లాల్‌కు కన్నీటి వీడ్కోలు





**పాడె మోసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ**

**శోకసంద్రమైన ఈర్లపూడి గ్రామం**

**కడసారి చూపుకోసం పెద్దఎత్తున తరలివచ్చిన జనం**

**ఖమ్మం,మే 28(నినాదం):** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మధన్ లాల్ కి అశ్రునయనాల నడుమ అంతిమ వీడ్కోలు పలికారు. ఖమ్మంలోని ఆయన నివాసంలో ఉన్న పార్థివ దేహాన్ని బుధవారం ఉదయం ర్యాలీ ద్వారా స్వగ్రామం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి అంబులెన్స్లో తీసుకవెళ్లారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానుల, బంధువులు, కుటుంబ సభ్యులు సందర్శనార్థం.స్వగ్రామంలోని ఇంటి వద్ద పార్థివదేహాన్ని ఉంచారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మధన లాల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైరా నియోజకవర్గం తో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలి రావడంతో ఈర్లపూడి గ్రామంజనంతో నిండిపోయింది. మధ్యాహ్నం అంత్యక్రియల నిమిత్తం పార్థివ దేహాన్ని తీసుకెళ్తుండగా కుటుంబ సభ్యులు, అభిమానులు ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్లు మధన్లాల్ పాడెను మోశారు. ఆతరువాత వైకుంఠ రథం మీద గ్రామంలో నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర గ్రామశివారు వరకు సాగింది. అంతిమయాత్రలో భాగంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ వైకుంఠరథం ఎక్కి కడదాగా సాగారు. అనంతరం గ్రామశివారులోని వైకుంఠధామంలో ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి.

**రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి**

మధన్ లాల్ పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ చీఫ్ విప్ రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మాళోతు కవిత, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్ రెడ్డి, కొత్తగూడెంమాజీ గ్రంథాలయం చేరున్ దిండిగల రాజేందర్, ఇలెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టేకార్ చైర్మన్ బొలయ్య నాయక్, డీసీసీబీ మాజీ చెరున్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యకుడుపగడాల నాగరాజు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీరా వీరూనాయక్, మాదంశెట్టి హరిప్రసాద్, గుత్తా రవి, మెంటం రామారావు, పిన్ని కోటేశ్వరరావు,చెరుకూరి ప్రదీప్, కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎచైర్మన్ మువ్వా విజయ్ బాబులు మధన్ లాల్ పార్థీవదేహానికి నివాళులు అర్పించారు.

## టీయూసీఐ మహాసభను జయప్రదం చేయండి




**నిజామాబాద్ప్రతినిధి,మే 28 (నినాదం న్యూస్) :** టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. ట్రేడ్ యూని యన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూ సిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లీలోని శ్రామిక భవన్‌లో బుధవారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూ సీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లా డుతూ జూన్ 1న జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్.ఆర్భవన్‌లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు ముఖ్య వక్తులుగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారన్నారు. జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ, కేజీబీవీ, మోడల్ స్కూల్, భవన నిర్మాణ, మిషన్ భగీరథ, హమాలీ, మోటారు రంగ కార్మికులు, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు కోసం, వారి ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేశామన్నారు. ఈ నేపథ్యంలో గత పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్తును కార్యాచరణను రూపొందించుకోవడం కోసం, కొత్త జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం జూన్ 1వ తేదీన జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం .వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు కిరణ్, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించాలని మేధావులు కోరడం హర్షనీయం



**నిజామాబాద్ప్రతినిధి,మే 28 (నినాదం న్యూస్):** దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించాలని మేధావులు కోరడం హర్షనీయమని బీజేపీ జాతీయ నాయకులు అవనీ కాంత్ పాండే అన్నారు. నిజామాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై మేధావులతో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన, ప్రోగ్రాం కన్వీనర్ పోతానకార్ లక్ష్మీ నారాయణ నేత్రాత్వంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ నేత అవనీకాంత్ పాండే, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరై మాట్లాడారు. అవనీకాంత్ పాండే మాట్లాడుతూ ఈ దేశంలో ఎన్నికలు ఎక్కువసార్లు జరగడం వల్ల పరిపాలనలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నికల విధానంలో సమగ్ర సంస్కరణల దిశగా బీజేపీ ముందడుగు వేస్తోంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే సమయం, ధనం, శక్తి అన్నింటినీ ఆదా చేయవచ్చు."మేధావులు మీ ఆలోచనలు ఆచరణ చేయాలనీ సంకల్పం తో ప్రతి రాష్ట్రంలో జిల్లాలో, మండలంలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహనా కలిపిస్తున్నాం. ఈ సంస్కరణ దేశానికి కాదు ప్రజా సౌమ్యానికి అభివృద్ధికి మేలు చేసే మార్గం. ఒకే సారి దేశంలో ఎన్నికలు జరుగుతే పరిపాలన సిరత్వం విధానాలు అమలులో వేగం అభివృద్ధిలో స్పష్టత లభిస్తుంది. దీనికి మద్దతూ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాతెలుపుతున్నామని" అన్నారు. జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ "దేశ అభివృద్ధిలో ప్రజాస్వామ్య వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అదే ప్రజాస్వామ్యం మరింత బలపడాలంటే పద్ధతుల్లో మార్పు అవసరమన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి సంస్కరణలు దీర్ఘ కాల ప్రయోజనా లను ఇస్తాయి. వరుసగా జరిగే ఎన్నికల వల్ల పాలనలో ఆటంకం ప్రజా దాన వ్య యం అధికారుల దుర్వినియోగం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన ఒకే దేశం ఒకే ఎన్నిక భావనకు బీజేపీ పూర్తిగా మద్దతు ఇస్తోంది. ఎన్నికల ఖర్చులు తగ్గించుకోవడం, పరిపాలనలో సమగ్రత తీసుకురావడం, ప్రజాప్రతినిధులపై నైతిక బాధ్యత పెంచడంవంటి లక్ష్యాలు ఈ పద్ధతిలో సాధ్యమవుతాయి. ప్రతి ఐదేళ్లకోసారి దేశం మొత్తానికి ఒకేసారి ఎన్నికలు జరిగితే, ప్రజలకు నష్టమేమీ ఉండదు కానీ ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. గ్రామస్థాయిలోంచి జాతీయస్థాయి వరకు అన్ని స్థాయిల్లో ఒకేసారి ఎన్నికలు జరగాలన్న దీన్నీ నిజం చేయడం కోసం బీజేపీ కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలి. నిజామాబాద్ జిల్లాలో ఇదే అంశంపై మండల, డివిజన్ స్థాయిల్లో సమావేశాలు, ఇంటి ఇంటికి ప్రచారం, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తాం. ప్రతి పౌరుడికి ఈ భావన అర్థమయ్యేలా బీజేపీ బాధ్యతగా పని చేస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, ప్రోగ్రాం కో కన్వీనర్ కంచెట్టి గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ల లక్ష్మి నారాయణ, కొండా ఆశన్న, రనదీష్, మేధావులు, నగర పుర ప్రముఖులు కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**ఖమ్మం, మే 28 (నినాదం):** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నూట రెండవ జయంతి వేడుకలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం లోని వారి క్యాంపు కార్యాలయంలో జయంతి ఉత్సవాలు జరపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట వీరయ్య పాల్గొన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతికే వన్నె తెచ్చిన మనిషి అని ప్రజలే దేవుళ్ళు నమ్మిన మనిషి అని తెలుగు జాతిని ప్రఖ్యాతను ఢిల్లీ వరకు వినిపించిన ఘనత ఎన్టీ రామా రావుది అని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఖమ్మం మాజీ కార్పొరేటర్ మచ్చ నరేంద్ర, గంగవరపు లక్ష్మీ దయాకర్, షేక్ సయ్యద్ బాషా, తాళ్లూరి హనుమంతరావు, పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామ మాజీసర్పంచ్ మందడపు అశోక్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డుకు భవనం..

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు: జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్) :** పసుపు రైతుల ధ్యేయంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ ఢిల్లీ కేంద్రంగా తీవ్ర కృషి చేసి జాతీయ పసుపు బోర్డును సాధించారని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయించారని పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారితో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయం కోసం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం పసుపు రైతుల సంక్షేమానికి రూపాయి కేటాయించ లేదని విమర్శించారు. పసుపు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ఎంపీ అర్వింద్ బోర్డు సాధించడాన్ని ఓర్వలేక మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల నాటి నుంచి అర్వింద్ పసుపు బోర్డు సాధించే సంకల్పంతో ప్రతిరోజూ శ్రమించారన్నారు. ఎన్నికల సమయంతో తాను వద్దని వారించినా పసుబోర్డు కోసం బాండ్ పేపర్ రాసించిన అర్వింద్ చివరకు బోర్డును సాధించి నిజామాబాద్ లో ఏర్పాటు చేయించారన్నారు. గతంలో ఎన్నడూ పసుపుపై చర్చ జరగలేదని, అర్వింద్ చిత్తశుద్ధి కారణంగానే పసుపు ధర, బోర్డుపై చర్చ ప్రారంభమైందన్నారు.బోర్డు కోసం మహారాష్ట్ర, తమిళనాడు పోటీపడినప్పటికీ అర్వింద్ రెండు నెలలు ఢిల్లీలోనే ఉండి తెలంగాణకు తీసుకువచ్చారని కొనియాడారు. అలాగే పసుపు ధర తగ్గకుండా ఉండాలనే ఉద్దేశంతో విదేశాల నుంచి అర్వింద్ కేంద్ర మంత్రి అమిత్ షాతో మాట్లాడి పసుపు దిగుమతి కాకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,మే 28(నినాదం):** జిల్లా డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు-రజినియాదవ్‌ల కూతురు వేదశ్రీ -వీరబాబు కూసుమంచి మండలం నేల పట్ల గ్రామానికి చెందిన జాల తిరపయ్య- వీరమ్మ దంపతుల కుమారుడు)ల వివాహం, రఘునాథ పాలెం మండలం వి వెంకటాయి పాలెం. దొన బండ గ్రామానికి చెందిన లకావత్ బాలాజీ నాయక్-శాంతిల కుమారుడు రవీందర్ నాయక్, శ్రీకావ్య (వి.వెంకటాయపాలెం గ్రామానికి చెం దిన బానోత్ రాందాస్‌నాయక్ అశ్విని కూతురు)ల స్థానిక కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది. డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబుయాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు వివాహల కార్యక్రమంలో పాల్గొని అక్షంతలు వేసి నూతన వధూవరులను చల్లగా నూరేళ్లపాటు సుఖంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కొండాపురంలో జరిగిన యాదవుల ఇష్టా గోష్టి కార్యక్రమంలో బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులు ఐక్యత లేకపోవడం వలన జన సంఖ్య లేని కులాలు అభివృద్ధిలో ముందుంటున్నాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు ఐక్యంగా సత్తా చూపించాల్సిన అవసరం ఉందని, గ్రామాలలో మండ లాలలో యాదవ జనాభాకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలని, యాదవులు ఎక్కడ పోటీ చేసిన రాజకీయాలు వర్గాలకు అతీతంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బెల్లం వేణు, మేకల కృష్ణవేణి, నూకల నరసింహా రావు, నూకల నరసింహారావు, జర్పుల లక్ష్మణ్,ఊదం ఉపేందర్, భజన కోటేశ్వరరావు, శ్రీరాముల అచ్యుత్ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**చోరీ చేసిన సొత్తు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి**





**మణుగూరు మే 28 (నినాదం న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద దొంగతనాల్లో పాల్గొన్న అంతరాష్ట్ర దొంగను మణుగూరు పోలీసులు మంగళవారం చాకచక్యంగా అరెస్ట్ చేశారు. మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో రవీంద్ర రెడ్డి వివరాలు వెల్లడిస్తూ..ఈనెల 23న మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మణుగూరు మెయిన్‌రోడ్డుపై ఉన్న శ్రీవారి జువెలరీ షాప్ లో ఒక్కరు మాత్రమే ఉండటం గమనించిన వ్యక్తి మాస్క్ వేసుకుని షాపులోకి వెళ్లి షాపులో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాప్ నుండి బంగారం ఆభరణాలు 132 గ్రాములు ఉన్న బాక్స్‌ను అతిచాకచక్యంగా దొంగిలించడం జరిగిందన్నారు. షాపు యజమా నురాలని దృష్టి మళ్లించి ఆమెను వెనక్కి తిరిగి అది అంతా ఇదంతా వివరాలు అడుగుతూ అడ్వాన్సా రూ.500 ఇస్తూ ఇప్పుడే వస్తానని అంతర్ రాష్ట్ర దొంగ వెళ్లిపోవడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ షాపు యజమాని దేవత శ్రీనివాస రావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని అత్యంత వేగంగా దర్యాప్తు ప్రారంభిం చడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు బృందంలో ఏడూల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడ ప్రసాదు, సిసిఎస్ ఎస్ఐ రామారావు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టి సిసి ఫుటేజ్ ఆధారంగా రైల్వేస్టేషన్లో బస్టాండ్లు లాడ్జిలు తీవ్రంగా అన్వేషించడం జరిగిందని అని పేర్కొన్నారు. ఈ క్రమంలో 27/05/2025 నాడు సాయంత్రం ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బందితో మరియు రామారావు ఎస్ఐ కుర్ర బాలు కానిస్టేబుల్ హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపో వుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి పట్టుకొని విచారించగా. అతని పేరు గొర్రెల సత్యనారాయణ ఆర్వో ఆకివీడు మండలం భీమవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన వాడని చెప్పినట్లు డిఎస్పి పేర్కొన్నారు. అతన్ని విచారించగా మణుగూరు శ్రీవారి జువెలరీ షాపులో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లుఆరు పూసల గొలుసులు ఒక బేబీ రింగ్స్ ఐదు సుమారు 132 గ్రాములు బంగారం కలవి తీసి చూపించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ముద్దాయి గతంలో వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాప్‌లో దొంగతనం చేసి చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20,సుమారు 30 గ్రా. బంగారం కూడా చూపించినాడని ఆయన పేర్కొన్నారు. గొర్రెల సత్యనారాయణ తిరుపతి కర్నూలు కూడా దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడం జరిగిందన్నారు. సత్యనారాయణ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పైగా బంగారం చోరీ షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగిందన్నారు. నిందితుని ఈరోజు మణుగూరు కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విలువైన వస్తువులను, ఆభరణాలు, డబ్బులను బ్యాంకులో , మీ సమీప బంధువుల ఇళ్లల్లో భద్రపరుచుకుని ఇళ్లకు సెంటర్ లాక్ సిస్టం ఉండే తాళాలను వేసుకొని వెళ్లాలని డిఎస్పి రవీంద్రారెడ్డి సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతికి పలు సంఘాల సంతాపం



**ఖమ్మం,మే 28(నినాదం):** గుండెపోటుతో మృతి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్‌కు పలుసంఘాలు సంతాపం ప్రకటించాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. మదన్ లాల్ మృతి బంజారా జాతికి తీరనిలోటు అని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పేర్కొ న్నాయి. మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి , ఆయా సంఘా ల నాయకులు శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించారు. మదన్ లాల్ అంతిమయాత్రలు పాల్గొని, తుది వేడుకోలు పలికారు. లంబాడి హక్కుల పోరాట సమితి- సంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా మదన్‌లాల్ చేసిన సేవలను కొని యాడారు. మదన్ లాల్ భౌతిక కాయ సందర్శనకు టిఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎవరు రాకపోవడం విచారకరమన్నారు. మదన్ లాల్ అంతిమ యాత్రను అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా మదన్ లాల్ సంస్మరణ సభలను నిర్వాహిస్తామని ప్రకటిం చారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్‌హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్య క్షుడు రవీందర్ నాయక్, పాలేరు ఇంచార్జ్ వీరన్న నాయక్, బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వం రావు నాయక్,సంజీవరావు, రవి,శ్రీనివాస్, నరేష్,రాము, నాగరాజు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, జిల్లా గౌరవ సలహాదారులు కే. లక్ష్మి, నాయకులు బి. జ్యోతి, త్రివేణి, విజయ, లలిత, సరోజిని, కవిత, చందు, సుధా తదితరులు ఉన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో సరస్వతీ పుష్కరాలు విజయవంతం

- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు
- కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, మే 28 (నినాదం న్యూస్): సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ శ రాహుల్ శర్మ తెలిపారు. సరస్వతి పుష్కరాలు విజయవంతంపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలకు 30.లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని తెలిపారు. పుష్కరాలు ఏర్పాట్లు పై నిరంతరం ప్రభుత్వ మార్గదర్శనం. మేరకు సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేసిన ప్రకారం జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధం చేసినట్లు తెలిపారు. సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. హారతి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి ప్రతి రోజు కాశీ పూజారులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించామని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి ప్రతి 50 మీటర్లకు ఒక గజ ఈతగాళ్ళను పెట్టినట్లు తెలిపారు. సింగరేణి రెస్క్యూ టీమ్, ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు సెక్టార్లు, జోన్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షణకు అధికారులను నియమించినట్లు తెలిపారు. టెంట్ సిటీ ఏర్పాటు ద్వారా 40 రూములు, 200 డార్మెటరీ, ఫుడ్ కోర్టు, కిడ్స్ ప్లే జోన్, వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు ద్వారా భక్తులను ఘాట్ వరకు, ఘాట్ నుండి బస్ స్టాండ్, దేవాలయం సమీపం వరకు ఉచిత సేవలు అందించినట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించామని తెలిపారు. వర్షం వల్ల అవాంతరాలు వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. చలి వేంద్రాలు ఏర్పాటు ద్వారా మంచినీరు సరఫరా చేసినట్లు తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేయడంతో పాటు క్యూ లో ఉన్న భక్తుల సౌకర్యార్థం కూలర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎప్పటి కప్పుడు భక్తులతో ముఖాముఖీ అవుతూ చెప్పిన సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. సమాచార కేంద్రాలు ఏర్పాటు ద్వారా తప్పి పోయిన భక్తుల, ఇతర సమాచారం అందించినట్లు తెలిపారు. వ్యర్థాలు నిర్వహణకు కాళేశ్వరంలో ఇన్సినరేటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణ చాలా సంతృప్తిని ఇచ్చినట్లు తెలిపారు. ఈ అనుభవం రాబోవు గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ కరే మాట్లాడుతూ.. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమని లక్షల్లో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. 90 షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులను బస్ స్టాండ్ నుండి ఘాట్ వరకు ఉచితంగా రవాణా చేసినట్లు తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమని, చాలా ప్రామాణికంగా తీసుకుని బందోబస్తు నిర్వహించామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్ర పోలీసుల సమన్వయంతో పటిష్ట పోలీస్ పహారా నిర్వహించామని అన్నారు. పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు సరిపడ ఏర్పాట్లు చేసినప్పటికీ, అటవీ ప్రాంతం కావడం, మధ్యలో భారీ వర్షం రావడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురైనా, అధిగమించామని అన్నారు. అటవీ ప్రాంతం కావడం వల్ల పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయుటకు ఇబ్బందులు వచ్చాయని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్షం వల్ల ఇబ్బందులు వచ్చినా 24 గంటలు పనిచేశామని తెలిపారు. సరస్వతీ పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. లక్షలాదిమంది భక్తులు పుష్కరాలకు వచ్చిన ఎలాంటి తొక్కిసలాట లేకుండా, శాంతిభద్రతలపరంగా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామని, 200 సీసీ కెమెరాలతో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని, పుష్కరాల్లో దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, మహిళా భక్తుల రక్షణ కోసం మఫ్టీలో మహిళా పోలీసులను, షీ టీంలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తన 8 సంవత్సరాలు సర్వీస్ లో ఇదొక మంచి అనుభవంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిఐపిలు, వీఐపీలు వచ్చారని అయినా పటిష్ట బందోబస్తు నిర్వహించామని అన్నారు. సరస్వతి పుష్కరాలకు మీడియా విస్తృత ప్రచారం కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



చింతపల్లి, మే 28 (నినాదం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. ఆలయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం గణపతి పూజలు, వాస్తు పూజ తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ మంది కంటి ధనుంజయ్య దంపతుల సహా ట్రస్ట సభ్యుడు కుంభం పుల్లారెడ్డి సుకన్య దంపతులు వాస్తు హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద పండితుల సహా మోద లక్ష్మీ గణపతి, లక్ష్మీ కుబేర సహిత సుదర్శన హవనములు, రాజోపచారాలు, నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ధనుంజయ, పావని దంపతులు శివలింగానికి ఘనంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ఊరే కృష్ణయ్య, తదితమర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా.. భూమిని కాపాడు ఆరోగ్యాన్ని సంరక్షించు



ఎల్కతుర్తి: మే27(నినాదం న్యూస్) : మండలంలోని జగన్నాధపురం గ్రామంలో. బిసిఐ ఉత్తమ పత్తి యాజమాన్య పథకం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణకా ర్యక్రమాన్ని నిర్వహించారు. బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ ఓ జిహెచ్ఎస్ లో నిషేధిత అత్యంత విషపూరితమైన, పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని, మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్లపైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని. రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని అన్నారు.పర్యా వరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు జలచరాలు మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. అక్కిపల్లి మౌనిక మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వలన గ్రీన్ హౌస్ గ్యాస్‌లు(కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్) గాలిలో కలిసిపోయి వాతావరణ మార్పులు ఏర్పడతాయని ఫలితంగా అధిక వర్షాలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని. ఆ ప్రదేశంలోని మేలుచేసే సూక్ష్మ జీవులకి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. పంట అవశేషాలు నేలలోకలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుంది. నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చు రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడపెంచుకోవడంతో పాటు వాతావరణ మార్పులును అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ రైతన్న మేలుకోఆరోగ్యాన్ని కాపాడుకో రసాయనాలు వద్దు సేంద్రియలు ముద్దు అంటూ నినాదాలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది, మోహన్, రాజేందర్,లత,రమేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..



కోదాడ (అనంతగిరి), మే 28 (నినాదం న్యూస్): దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ వీర అభిమానీ జొన్నలగడ్డ నాగేశ్వర రావు,వారి కుమారులు రంగారావు అన్నారు.. వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసానికి, ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ మారుపేరు అన్నారు .రాజకీయ పార్టీని ప్రారంభించి 9 నెలలు అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వెనకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని, ముఖ్యమంత్రిగా ఆయన పాలన ఎందరికో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అని ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసిన ఎన్నారై రవి



కోదాడ,మే 28(నినాదం న్యూస్): మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు... బెల్లంకొండ రవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నారై రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ నియోజక వర్గ వ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి పేద వర్గాలకు అండగా నిలబడుతున్నందుకు ఎన్నారై రవిని ప్రత్యేకంగా అభినందించారు. ఇతర దేశంలో ఉంటున్నప్పటికీ సొంత నియోజకవర్గంలో పై చూపిస్తున్న ఆదరణను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని తప్పనిసరిగా తన సహకారం ఉంటుందని తెలిపారు.

## సింగారంలో కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



పాలకీడు, మే 28 (నినాదం న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, మూసివొడ్డు సింగారం గ్రామంలో సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బిఆర్ఎస్ రాష్ట నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లిక్రిప్టిపాటి అంజిరెడ్డి గారు, మాజీ సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ బిక్షం, పార్టీ అధ్యక్షులు, మల్లేపల్లి కోటయ్య, కొండల్, నాగిరెడ్డి లక్ష్మారెడ్డి, పసుపులేటి సైదులు, సతీష్, మాజీ ఎంపిటిసి రామారావులి, ఆలయ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు సభ్యులు మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ



కోదాడ,మే 28 (నినాదం న్యూస్): రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని కల్తీ విత్తనాలను అమ్మితే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ డీలర్లను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం బుధవారం కోదాడ మండలంలోని విత్తనాలు విలువలు అమ్మే దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ విత్తన సంచులను పరిశీలించారు. కల్తీ ఈ విత్తనాలు విక్రయించకూడదని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహిస్తే చట్టరిత చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులకు కూడా రద్దు అవుతాయి అన్నారు. ఈ తనిఖీలు మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని తాసిల్దార్ వాజిద్ అలీ తదితరులు ఉన్నారు.

## ట్రంపు విధానాలతో భారత విద్యార్థులకు తీవ్రనష్టం

- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్



వరంగల్ మే28( నినాదం న్యూస్): అమెరికా ట్రంప్ విధానాలతో వర్తమాన దేశాలకు, విదేశీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని అయినా ప్రధాని మోడీ అమెరికా అడుగులకు మడుగులొత్తే పద్ధతుల్లో ట్రంపు విధానాలను సమర్థించడం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సమావేశాలు గత రెండు రోజులుగా వరంగల్ లో జరుగుతున్న సందర్భంగా ఓంకార్ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో ఆర్థికమాంద్యం పెరుగుతున్నదని అమెరికా సైతం అదే దిశలో కొనసాగుతున్నదని అది కప్పిపుచ్చుకోవడానికి ఇతర దేశాల్లో వచ్చిన తగాదాలను తన అనుకూలంగా మార్చుకునేందుకు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. అలాగే కొన్ని దేశాలపై కక్ష కట్టి విపరీతమైన పన్నులను విధిస్తూ అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థులపై అనేక ఆంక్షలు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తున్నదని విమర్శించారు. ఈ క్రమంలో ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన భారత ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ట్రంపు విధానాలకు మోకరిల్లి దేశానికి తీరని నష్టాన్ని చేకూరుస్తుందన్నారు. ప్రభుత్వ రక్షణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్తాన్ పై దాడి చేసి ఏమి సాధించకుండా సాధించినట్లు ప్రచార ఆర్భాటాన్ని కొనసాగిస్తూ మతోన్మాద చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఆకలి దారిద్ర్యం నేరాలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోకుండా మావోయిస్టులపై ఆపరేషన్ కగారు పేరుతో అత్యంత క్రూరంగా చంపుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆ దిశలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టుల ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో ఏకీకరణ చర్చలు జరిగాయని వాటి ఫలితాలు భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలుకుతాయని తెలిపారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతాంగ ఉద్యమం మోడీ ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిందని అలాంటి ఉద్యమాలను నిర్మించేందుకు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. రాజకీయాలకి అతీతంగా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పంటల మద్దతు ధర చట్టంకై ఉచిత ఉపకరణాలకై నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపుకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మహేంద్ర నేహా, అనుభవ్ దాస్ శాస్త్రి, కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి ,మంద రవి ,రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దం నాగార్జున ,నర్ర ప్రతాప్ ,నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ , నాయకులు అప్పరపురి నరసయ్య మాలి ప్రభాకర్ , మల్లికార్జున్ ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే, రవీంద్ర కుమార్



చింతపల్లి, మే 28(నినాదం న్యూస్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరిపై సాయిబాబా ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంక రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట దేవరకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టివియన్ రెడ్డి,పిఏ పల్లి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,ఎల్లంకి అశోక్,బాదేపల్లి నీరంజన్,వందనపు ఆంజనేయులు,యం.డి.ఖాలేద్, వరికుప్పల వెంకట్రాములు,,సిమర్ల శ్రీను యాదవ్,నల్ల శంకర్,ఎర్ర వెంకటయ్య,జక్కుల వెంకటయ్య,తంగేళ్ల శ్రీనివాస్,ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



చింతపల్లి, మే 28 (నినాదం న్యూస్): అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి ఇంటి కలలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ గృహ నిర్మాణాలు లాంటి బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్దిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని అన్నారు. పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలన్న మంచి మనసుతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాస్త ఇబ్బందులు ఎదురైనా గాని,ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు, ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణా రెడ్డి, హౌసింగ్ పి డి. రాజ్ కుమార్,తహసీల్దారు, ఎంపిడిఓలు,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,దొంతం అలివేలు సంజీవ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్చైర్మన్లు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,

## పేదల దేవుడు ఎన్టీఆర్

టిడిపి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్



హుజూర్‌నగర్, మే 28 (నినాదం న్యూస్): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్రులు లభించాయని ఎన్టీఆర్ తన పాలన దక్షిణతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల దేవుడుగా కీర్తించబడ్డారని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ కీర్తించారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు చేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించడంతోనే తెలుగు ప్రజలకు గుర్తింపు లభించిందని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, వెనుకబడిన తరగతుల వారిని చట్టసభలకు పంపించిన ఘనత కూడా ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజకవర్గ నాయకులు బానోతు రవి నాయక్, తెలుగు యువత మండల నాయకులు సీతారాంరెడ్డి, బండ్ల ప్రసాద్, నగేష్ నాయక్‌లి తదితరులు పాల్గొన్నారు.


## తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్

- టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు



కోదాడ,మే 28 (నినాదం న్యూస్): తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు గుల్లపల్లి సురేష్. నల్లగొండ పార్లమెంటు పార్టీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను కొల్లు.సత్యనారాయణ. గుండు నాగేశ్వరరావు. నెల్లూరు వెంకటేశ్వర్లు. కోదాడ రేవంత్ రెడ్డి.షేక్ బాబా షర్ఫుద్దీన్. చావా హరినాథ్. సజ్జ రామ్మోహన్ రావు. రావిళ్ళ జనార్దన్. బత్తిని రవీంద్ర. ముంద్రా రవి. కొమ్మినేని నాగేశ్వరరావు. జహీర్. పొందూరు నాగరాజు. చల్లా వెంకట నారాయణ. చల్లా ఏడుకొండలు. జనార్దన్ రెడ్డి. మాదాల రాంబాబు.నర్రా రమేష్. పొనుగుబాటి సీతారామయ్య. సోమపొంగ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు



చింతపల్లి, మే 28 (నినాదం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి హెచ్చరించారు. మండల కేంద్రంతో పాటు, మండలంలోని మాల్ లో బుధవారం ఆయన తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## నేడు చింతపల్లికి ఎమ్మెల్యే బాలునాయక్ రాక



చింతపల్లి, మే 28 (నినాదం న్యూస్): మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం కావడానికి నేడు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చింతపల్లికి రానున్నారు. మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్ లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు గ్రామాల వారిగా ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు అంగురేకుల నాగభూషణం కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చలో పెద్దపల్లి



అల్వాల్, మే, 28 (నినాదం న్యూస్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా, కున్నారం రోడ్ నందన గార్డెన్స్ లో జరుగునున్న లిఆత్మగౌరవ సదస్సులి సమావేశానికి బయలుదేరిన రాష్ట్ర కమిటీ బృందంఉదయం అల్వాల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించి బయలుదేరారు. ఈ ఈ కార్యక్రమం లో ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, తో పాటు రాష్ట్ర కమిటీ బృందం దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, జగన్ యాదవ్, భాస్కర్, రమేష్, ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జేఎంసీ కమిషనర్ వసంత



**జవహర్‌నగర్ మే 28 (నినాదం న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత సూచించారు. వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా వర్షాకాల పరిస్థితులను అధ్యయనం చేయడం కోసం కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు. పీహెచ్ సీలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి

- పటాన్‌చెరు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం
- రూ.200 కోట్ల నిధుల మంజూరు
- త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం



**పటాన్‌చెరు, మే 28 (నినాదం న్యూస్):** మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పటాన్చెరులో ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఏర్పాటు కోసం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో 25 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటయ్యే రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## యుగ పురుషుడు నందమూరి తారక రామారావు



**నాచారం, మే 28 (నినాదం న్యూస్) :** యుగపురుషుడు నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కాంటెస్టెంట్ కార్పొరేటర్ సూర్ణం రాజేష్ తెలిపారు. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్ణం రాజేష్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీ రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని గొప్పదనాన్ని ప్రపంచానికి తెలిపిన మహా నాయకుడు అని తెలిపారు. సంక్షేమానికి కొత్త బాటలు వేసిన మహా నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది నరసింహ, సిహెచ్ గణేష్, బొడ్డు శీను, వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకచర్యలు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, మే 28 ( నినాదం న్యూస్ ) :** నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మీర్పేట్ - హెచ్ బీ కాలనీ చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ కాలనీ చైతన్య నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ గుర్తింపు సాధించిన సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బోడ నరేష్, లక్ష్మి, కడియాల రమేష్, పాల్ రాజ్, అంజయ్య, జ్యోతి, నజీమా, రజిని, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి 22వ వార్షికోత్సవాలు



**అల్వాల్, మే28 నినాదం న్యూస్):** శ్రీ విజయ గణపతి దేవస్థానం భూదేవి నగర్ లో శ్రీవారి 22వ వార్షికోత్సవములో పాల్గొన్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శ్రీవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. మల్కాజ్గిరి అల్వాల్ ప్రజలుసుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తదనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, జనరల్ సెక్రెటరీ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కమలమ్మ, మనోహర్ సింగ్ ,ప్రభావతి, హేమలత, మొదలవారు పాల్గొన్నారు.

# సిగ్నల్స్ వద్ద జరభద్రం

- ప్రాణాలకే ప్రమాదం
- విస్తరిస్తున్న ఉప్పల్ ప్రాంతం
- పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణ అవసరాలు
- నిబంధనలపై ప్రజల్లో మరింత బాధ్యతలు పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు

**మేడ్చల్ మల్కాజిగిరి, మే28,(నినాదం న్యూస్):** ఉప్పల్ ప్రాంతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మారింది. వరంగల్ హైవే కావడం, అటు విజయవాడ హైవే.. ఎల్ బి నగర్ చౌరస్తా దగ్గరగా ఉంది. సిటీ లోకి వెళ్లే ప్రధాన రహదారులకు ఉప్పల్ చౌరస్తా కేంద్రంగా ఉంది. అంతేకాదు మెట్రో లైన్, స్టేషన్ ఉండటంతో ఏరియా బాగా అభివృద్ధి జరిగి ఎప్పుడు జనంతో రద్దీగా కనిపిస్తది. దీంతో ట్రాఫిక్ సమస్యలు కూడ పెరుగుతున్న పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీస్ ఎప్పుడు అప్రమతంగా ఉండాల్సిన అవసరం ఉంది. స్టేషన్ పరిధి లో ట్రాఫిక్ సమస్యలు కంట్రోల్ లో ఉన్నా వాహనదారులు నిబంధనలు ఉల్లంఘుస్తూ కేసుల పాలైతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటది. నాచారం, అప్పిగూడ, రామంతాపూర్ ఏరియా, నాగోల్ రోడ్డు, ఇటు నల్ల చెరువు వరకు విశాలమైన రోడ్లు, అవసరమైన చోట సిగ్నల్స్, సీసీ కెమెరాలతో అభివృద్ధి జరిగింది. దీంతో ఎక్కడ కూడ వాహన దారులకు, ప్రయాణాలకు అంతరాయం లేకుండ ఉన్నదని ట్రాఫిక్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం జరిగినా తమ సిబ్బంది వెంటనే స్పందించి అక్కడి చేరుకొని క్లియర్ చేస్తున్నారని అధికారులు తెలియ జేస్తున్నారు. ఉప్పల్ చౌరస్తాలో స్కై వాక్ నిర్మాణంతో రోడ్డు దాటే



వారికి ఇబ్బందులు లేకుండ మారింది.

**నత్త నడకన నల్ల చెరువు వద్ద రోడ్డు విస్తరణ పనులు**

ఉప్పల్ చౌరస్తాకు దగ్గరలో ఉన్న నల్ల చెరువు ప్రధాన రహదారికి పక్కనే ఉంది. చెరువును అభివృద్ధి చేస్తున్నారు. మరో పక్క మెట్రో కోసం పిల్లర్స్ వేసి తొవ్వి చాలా కాలంగా అసంపూర్తిగా వదిలేశారు. ఇది వరంగల్ హైవే రోడ్డు కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటది. నల్ల చెరువు వద్ద ఇరుకైన ప్రాంతంగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వర్షం పడితే రోడ్డు గుంతలుగా మారి వాహనాలు కదలలేని పరిస్థి ఏర్పడి ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి అని స్థానికులు చెబుతున్నారు. నల్ల చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను, ప్రజా నాయకులను ప్రయాణికులు కోరుతున్న పరిస్థితి...

**ప్రజల్లో మరింత బాధ్యత పెరగాలి**
**- ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్**



ట్రాఫిక్ నిబంధనలు పాటించే విషయంలో ప్రజల్లో మరింత బాధ్యత పెరగాలని, అవగాహన పెంచేందుకు మేము ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..తాము కేసులు పెట్టిన వారికి అధికారులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నాం. సిగ్నల్స్ వద్ద జాగత్తగా వెల్లాలని తొందర పడితే ప్రాణాలకు ప్రమాదాలు తప్పవు అని విజ్ఞప్తి చేస్తున్నాం..

## ఆదర్శ పాఠశాలగా రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల





- రూ.16 కోట్లతో సిఎస్ఆర్ నిధులతో నూతన భవనం మౌలిక వసతులు
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..
- కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య
- పటాన్‌చెరు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, మే 28 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 17 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎం వై కే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ ప్లాన్, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుద్రారం గ్రామ పరిధి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,. అంగన్వాడి పాఠశాల భవనాలను ఆధునిక సాంకేతికతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఎం వై కె లాటిక్రేట్ పరిశ్రమ సహకారంతో 16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ కృతిక ద్వారా ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూడు ఎకరాల 34 గంటల స్థలంలో 43,378 చదరపు అడుగుల విస్తీర్ణంతో 15 తరగతి గదులు, మండల పరిషత్ పాఠశాలను ఒక ఎకరా 23 గుంటల స్థలంలో 26,586 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 తరగతి గదులు నిర్మించబోతున్నట్లు తెలిపారు. వీటితోపాటు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ కోర్టులను నిర్మించ బోతున్నట్లు పెట్టడం.. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎందుకు గ్రామంలోని తల్లిదండ్రులు పాఠశాల బృందానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, ఎం వై కే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలి






- వర్టికల్స్, డయల్ 100 వాటిపై ప్రత్యేక రివ్యూ..
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**మేడ్చల్ మల్కాజిగిరి,మే28,(నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరడ్మెట్‌లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రి భోనగిరి జోన్ ల డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు, సీఐలతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు, పురోగతిపై ఈ సందర్భంగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న మొత్తం యూఐ కేసులను త్వరితగతిన పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్రమైన సమీక్ష సమావేశం నిర్వహించినారు. దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని సూచించారు. కేసులు కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్-పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పివి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డిసిపి అక్షన్ష్ యాదవ్ ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు. శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న మొత్తం యూఐ కేసులను త్వరితగతిన పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్రమైన సమీక్ష సమావేశం నిర్వహించినారు. దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని సూచించారు. కేసులు కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను సీపీ చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్-పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పివి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డిసిపి అక్షన్ష్ యాదవ్ ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే


**నాచారం, మే 28 ( నినాదం న్యూస్) :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని, తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఏ మనిషి అయిన విజయపథంలో నడవాలంటే అకుంఠితదీక్ష ఉండాలనీ మాటల్లో చెప్పడమే కాకుండా చేతలతో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, నాయకులు ఉమా మహేశ్వర రావు (చిన్నా), వంజరి ప్రవీణ్ కరిపే, వీరభద్రరావు, అమర కుమార్, సురేందర్, సాంబశివరావు, నరసింహ రావు, సురేష్, సాయి



సుధీర్, మల్లేశ్ గౌడ్, సాయి కుమార్, పూస రమేష్, దండెం నరేందర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద సూరారం వెంకటరామ్ నగర్ కి చెందిన నార్త్ సిటీ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అనుష్క నూనె (586), వివేక్ (571), జాన్సీ (567), కుంకుమ్ (558) ఝాన్సీ (557), గణేష్ (557), అర్చన (553), మనిత్ (552) లను ఎమ్మెల్యే ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.60 లక్షలతో అదనపు తరగతి గదులు

- ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్‌చెరు, మే 28 (నినాదం న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 60 లక్షల రూపాయల నిధులతో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో గల గదులు శిథిలావస్థకు చేరుకోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు గతంలో తమ దృష్టికి తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. అమెరికాకు చెందిన మిష్విన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 60 లక్షల రూపాయలతో తరగతి గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రాబోయే కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభించి.. తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని చెప్పారు. గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నరసింహారావు, మేరాజ్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేయాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ - మియాపూర్ , బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. మల్లం పేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్,బొర్రా దేవి చందు ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు జువ్వాడి



- తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎంతో కృషి
- సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తా వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాసి రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరై జువ్వాడి చొక్కా రావు చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ.. నీతికి, నిజాయితీకి నిలువుటద్దంగా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం తోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు గారు వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు.. వారు చూపిన బాటలో నడవడం, వారి ఆశయాల సాధన కోసం, వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేమంతా అంకితభావంతో పనిచేస్తామని, చివరి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన ఆ మహనీయున్ని కరీంనగర్ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం, నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని నేత ప్రణవ్

- ఆంజనేయ స్వామి ఆలయంలో బోరు ఏర్పాటు
- సంతోషం వ్యక్తం చేసిన జగ్గయ్యపల్లి గ్రామస్తులు



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** మాటలు చెప్పడం కాదు చేతల్లో కూడా ముందు వరుసలో ఉంటారని మరోసారి రుజువు చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. జమ్మికుంట మండల పరిధి లోని జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చినప్పుడు బోర్ మోటార్ పాడైందని సభ్యులు వివరించగా ఇచ్చిన మాట ప్రకారం జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయానికి బోర్ మోటార్ ఇప్పించారు ప్రణవ్. ఇచ్చిన మాట ప్రకారం ఆంజనేయస్వామి ఆలయంలో తన సొంత ఖర్చులతో బోరు మోటర్ వేయించారు.దీని పట్ల జగ్గయ్యపల్లి గ్రామస్తులు హనుమాన్ భక్తులు ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురావ్,ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినాల రవీందర్,గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రావు,వైస్ చైర్మన్ తూముల తిరుపతి రావు,కోశాధికారి రాజు,సభ్యులు పొనగంటి రాజేశ్వర్ రావు,ఆవిరినేని రవీందర్ రావు,నాయినేని రాజేశ్వర్ రావు,కంకట రాజశేఖర్,ముక్కిడి మహేందర్,గుజ్జ కిరణ్ రావు, వెంగల్ రావు,రాజేశ్వర్ రావు,లింగంపల్లి రాజు,గాజ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు

- ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్ లో రైతులకు జీలు గా విత్తనా లను సబ్సిడీ పై పంపిణీ చేస్తుందని ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట ,సిరిసేడు, మల్యాల గ్రామాలలో 100 క్వింటాల జీలుగు బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరం ఉన్నటువంటి రైతులు వినియోగించుకోవాలని సూచిం చారు. ఇల్లంతకుంట మండలంలో అత్యధికంగా వరి సాగు చేస్తు న్నారని భూమిలో సారం పెరగడానికి జీలుగా ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని చాలా మంది రైతులు జీలు గా ను ఎరువుగా వాడతారని తెలిపారు. జీలుగా విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అని ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించిందన్నారు. జీలుగా విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏవో,ఏఈఓ లను సంప్రదించాలని అన్నారు. జీలుగు విత్తనాలు పొలంలో చల్లడం ద్వారా ఎరువుగా మారి అధిక పంట దిగుబడి వస్తుంది అన్నారు.

## బ్రిడ్జి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్
- ఆర్అండ్‌బి ఈఈకి వినతి



**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్లో వల్లం పహాడ్ బ్రిడ్జి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రోజున మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈ ఈ కి వినతి పత్రం సమర్పించారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో కొలగని శ్రీనివాస్ పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా రహదారి మారిందని, గుంతల పరిస్థితి తెలియక వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంతంలో ప్రాణ నష్టం జరగడంతో పాటు, పలువురు గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకొని, ఆర్ అండ్ బి రోడ్ లో ఏర్పడ్డ గుంతలను తారుతో పూడ్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కో లగని శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పశువుల అక్రమ రవాణా నివారణకు చెక్‌పోస్ట్




**వెల్గటూర్, మే28 (నినాదం న్యూస్):** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఉమ్మడి మండలంలోని రాజారాం పల్లి కూడలి వద్ద నూతనంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్టు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.పశువులు రవాణా చేసే వాహనంలో సరైన అనుమతి పత్రాలు ఉండాలని,లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు ఉంటాయ న్నారు. అనుమానాస్పదంగా ఎవరైనా పశువులు అక్రమ రవాణా చేసినట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.చెక్ పోస్ట్ వద్ద నిరంతరం గస్తీ కొనసాగుతుందని,సోషల్ మీడియాలో ద్వేషపూరిత,కించపరిచే పోస్టులు పెడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 42శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్



**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు జరపాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42శాతం బీసీల రిజర్వేషన్లు పెంచే విషయంలో ఇంత వరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కోసారి ఒక్కో రకమైన ప్రచారం చేస్తున్నారు ఒకసారి 42శాతం రిజర్వేషన్లు పెంచుతున్నట్లు ప్రకటి స్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42% టికెట్లు ఇస్తామని ప్రకటి స్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తు న్నారు.పార్టీ పరంగా టికెట్లు వద్దు,ఆ బిక్షం మాకు వద్దు హక్కు కావాలి హక్కు ఉంటే అన్ని పార్టీలు టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క చోట ఇస్తే అగ్రకులాల డబ్బులతో బీసీలు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటే 42శాతం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతు న్నాం.వాస్తవంగా దాదాపు 12 నెల క్రితం చేయవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లడం న్యాయం కాదు ప్రతిపక్ష పార్టీలు బీసీ రిజర్వేషన్లు విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరుతున్నాం. బీసీ రిజర్వేషన్లు 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు.కానీ,దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వం జీవో జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్ర ము పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు. చట్టపర మైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని జీవో తీసి ఎన్నికల జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ డీ పార్టీ కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిగుర్ల రాజు

- తెలంగాణ ప్రజల హక్కులను రక్షించడానికి పుట్టినదే,తెలంగాణ రక్షణ సమితి
- బీఆర్ఎస్ డీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** బుధవారం రోజున శుభం గార్డెన్స్ లో టిఆర్ఎస్ డి జిల్లా అధ్యక్షులు నేరెళ్ల జైపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో టిఆర్ఎస్ డి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల హక్కులను రక్షించడానికి పుట్టినదే తెలంగాణ రక్షణ సమితి అని ప్రధానమంత్రి పదవి పై ఆశతో తెలంగాణ అనే పదం లేకుండా భారత రాష్ట్ర సమితిగా మారిన తరుణంలో తెలంగాణలో తెలంగాణ అనే పదం కనుమరుగవకుండా ఉండాలి అనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత టిఆర్ఎస్ డి, పార్టీని రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తామని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 119 నియోజకవర్గాలలో 17 పార్లమెంటు స్థానాలలో పోటీ చేస్తామని ఆ దిశగా పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేస్తున్నామని త్వరలో సభ్యత్వ నమోదును ప్రారంభిస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కూడా 420 హామీలు 6గ్యారంటీ లు పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని ఆదాయం పెంచే మార్గాలు వెతకడం లేదని గత ప్రభుత్వం మీద నెపంవేస్తున్నారని ఆరోపించారు ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా చిగుర్ల రాజు ను ప్రకటించారు. ఈ సందర్భంగా చిగుర్ల రాజు మాట్లాడుతూ, నియోజకవర్గ స్థాయిలో గత 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అదే స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావడం జరిగిందని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని పార్టీ కమిటీలు సంస్థాగత నిర్మాణం త్వరలో చేపడుతానని ఈ అవకాశ మిచ్చిన వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా, ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా, చింతల భరత్ రెడ్డి ని, సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు పోలే శ్రీనివాస్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర కోశాధికారి కొత్తూరు శంకర్, మహిళా అధ్యక్షురాలు తోడేటి స్వరూప, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుంటుక సంపత్, పెద్దపెల్లి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు సుధాకర్, కరీంనగర్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ వేటమ్ కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల ఆందోళన

- మడిపల్లిలో రోడ్డెక్కి నిరసన తెలిపిన మహిళల



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించకుండా అనర్హులకు ఇల్లు కేటాయించారంటూ జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ పేరుతో గతంలో ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని నిరుపేదలకు ఇండ్లు కేటాయించడంలో అధికారులు విఫలమయ్యారంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శిని నిలదీశారు. గంట పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనలో విరమింప చేశారు.

## కల్తీ ఆహార కేంద్రాన్ని సీజ్ చేసిన మున్సిపాలిటీ అధికారులు

- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..






**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట లోని కొత్తపెల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం కల్తీ ఆహార పదార్థాలు నాసిరకం తినుబండారాలు తయారు చేస్తున్నారని, కరీంనగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి, కొత్తపెల్లి లో ఆహార కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేయడం అందరికీ తెలిసిన విషయమే. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఇక్కడి నుండి శాంపిల్స్ ల్యాబ్ పరీక్షల కొరకు తీసుకెళ్లారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ తక్షణమే తయారు కేంద్రాన్ని సీజ్ చేసి ఆహార పదార్థాలను అక్కడ నుండి తరలించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయగా మున్సిపల్ అధికారులు బుధవారం కల్తీ ఆహార తయారీ కేంద్రంలో ఉన్న పదార్థాలను సీజ్ చేసి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ నాసిరకం ఆహార పదార్థాలను తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గుండెపోటుతో మహిళా మృతి



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన యేబూషి సుజాత(44) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.ఆమె మృతి పట్ల గ్రామస్తులు, బంధువుల సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలికి భర్త రాజయ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంతిమయాత్రలో జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిజెపి నేతలు ఉడుగుల మహేందర్, పోనగంటి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురు సదయ్య తదితరులు ఉన్నారు.


## జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు సరెండర్ హర్షణీయం

- జిల్లా కలెక్టర్ చర్యను స్వాగతించిన డీటీఎఫ్ జిల్లా శాఖ




**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్) :** జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రావు అశ్లీల జుగుప్సాకరమైన భాషతో జిల్లా ఉపాధ్యాయ లోకాన్ని వేదనకు గురి చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని డీఈవోను రాష్ట్ర విద్యాశాఖకు సరెండర్ చేయడం హర్షణీయం అని డిటిఎఫ్ నాయకులు అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చర్యను డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ స్వాగతిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం డీటీఎఫ్ జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ డీఈవో గత ఐదు సంవత్సరాలుగా తన అవగాహనలేమి , మూర?పు చర్యలు, పాలనా వైఫల్యాలతో మొత్తం విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించడమే కాక ఉపాధ్యాయులను తన భాష ద్వారా మానసిక క్షోభకు గురి చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తన స్వీయ మానసిక ధోరణితో ఇష్టారాజ్యంగా కార్యాలయాన్ని నిర్వహించారని తెలిపారు. సున్నితమైన విద్యా రంగ నిర్వహణ , పర్యవేక్షణ పద్ధతులను కాలరాచి , అసంబద్ధ, అప్రజాస్వామిక భాషను వాడుతూ విద్యార్థులను , ఉపాధ్యాయులను ప్రశ్నల రూపంలో వేధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది ఉపాధ్యాయులున్న వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో పుష్ప సినిమాలోని డైలాగును ఉటంకిస్తూ “ నాక ఫీలింగ్స్ వస్తున్నాయి మీకు వస్తున్నాయా “ అని , మగవారికి వంట రావాలని, విద్యార్థులకు నేర్పాలని లేనిచో పెళ్ళాలు లేచి పోతారని అసందర్భ వ్యాఖ్యలు చేయడం గర్హనీయం అని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోకి రావాలంటే చెప్పులు విడిచి రావాలనే భూస్వామ్య మనస్తత్వపు విధానాన్ని అమలు చేశారని తెలిపారు. ఇలాంటి డీఈవో వైఖరిపై మొదటి నుండి డీటీఫ్ అనేక ఉద్యమాలు, ధర్నా నిర్వహించింది. పై అధికారులకు ఫిర్యాదు చేసి రెండు సార్లు విచారణ కూడా జరిపించిందని అన్నారు.ఈ డీఈవో పై చర్యల్లో భాగంగా తక్షణమే సస్పెండ్ చేయాలని, భవిష్యత్తులో ఏ జిల్లాకు కూడా డీఈవో గా నియమాకం చేయరాదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్ , రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘు శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి , జిల్లా కార్యదర్శి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి ఆడిట్ కమిటీ కన్వీనర్ శంకర్ గార్లు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**మహేశ్వరం, మే 28 (నినాదం న్యూస్) :** మహిళ అదృశ్యమైన ఘటన బుధవారం పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ వివరాల ప్రకారం మండలంలోని జల్ పల్లి సబిత ఇంద్రారెడ్డి కాలనీ కి చెందిన బాండ్ల భవాని(24)ఇంటి వద్దనే ఉంటూ జీవనం సాగిస్తుంది. ఈ నెల 28న గౌతమి కాలేజ్ శంషాబాద్ వెళ్లి సర్టిఫికెట్ తీసుకొస్తానని బయటికి వెళ్లి సాయంత్రం ఇంటికొచ్చి చూడగా కూతురు కనిపించ లేదు. దీంతో కుటుంబ సభ్యులు గ్రామంలో ఎక్కడ చూసినా ఆమె జాడ కనిపించలేదు. దీంతో ఆమె ఎక్కడికి వెళ్లిందో తెలియడంలేదన్నారు. దీంతో ఆమె ఆచూకీ కోసం పహాడీ సెల్ పోలీసు లకు ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు. ఈ మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పశువుల అక్రమ రవాణా నివారణకు చెక్‌పోస్ట్

- పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్



**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారం నాడు చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**దమ్మపేట, మే 28(నినాదం న్యూస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి పురస్కరించుకొని బుధవారం మొద్దులాగూడెం గ్రామంలో టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ కంత్రం స్వామి దొర మాట్లాడుతూ సినీమా రంగంలో తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఎన్నో వైవిధ్య పాత్ర పోషించి కోట్లమంది అభిమానులను సంపాదించుకున్నారని తెలిపారు. రాజకీయ అరంగేట్రం చేసిన అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి అన్ని రంగాల్లో తనదైన శైలిలో చెరగని ముద్ర వేశారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశ పెట్టి పేదల మనసు దోచుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వలి పాషా, కట్టం ఎర్రప్ప, దొడ్డా చిన్న సత్యం, బాల రామారావు, దొండపాటి సుమన్, దొండపాటి చెన్నారావు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నీళ్లు తాగితే బరువు తగ్గడం గ్యారంటీ..!




ద్రాక్ష మూడు రంగుల్లో వస్తుంది.. ఆకుపచ్చ, నలుపు, బంగారు. ఇందులో విటమిన్ B, విటమిన్ C, ఫోలిక్ యాసిడ్, ఐరన్, పొటాషియం, కాల్షియం ఉన్నాయి. ఇవి శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలు. ఇవి శక్తిని ఇచ్చి శరీరంలో ఉన్న సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి.ఒక గుప్పెడు ఎండు ద్రాక్షలో 108 కేలరీలు, 29 గ్రాముల శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు, 1 గ్రాము ప్రోటీన్, 21 గ్రాముల చక్కెర, 1 గ్రాము ఫైబర్ ఉన్నాయి. ఇంకా ఇందులో ఐరన్, కాపర్, పొటాషియం, మాంగనీస్, బోరాన్ ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.

**ద్రాక్ష నీరుకి కావాల్సిన పదార్థాలు**

**ఎండు ద్రాక్ష - 150 గ్రాములు**
**నీరు - 2 కప్పులు**
**నిమ్మరసం - కావాల్సినంత**

**తయారీ విధానం**



150 గ్రాముల ద్రాక్షను రెండు కప్పుల నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత అదే నీటిలో రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి కొద్దిగా వేడి చేయాలి. ఈ నీటిని ఖాళీ కడుపుతో తాగాలి. రుచి కోసం కొద్దిగా నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని తాగిన తర్వాత అరగంట పాటు ఏమీ తినకూడదు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ద్రాక్ష నీరు తాగితే కాలేయంలో ఉన్న టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. రక్తం శుభ్రంగా మారుతుంది. శరీరం హాయిగా ఉంటుంది. ఈ నీరు కడుపులో యాసిడ్ స్థాయిని తగ్గిస్తుంది. ఎవరికైనా అసిడిటీ సమస్య ఉంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. కడుపు మంట లేకుండా చేస్తుంది. నానబెట్టిన ద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫలితంగా జలుబు, దగ్గు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు రాకుండా చూస్తాయి. ద్రాక్ష నీరు చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. శరీరంలో కొవ్వు స్థాయి కూడా తగ్గుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.



ఇది మలబద్ధకం, అజీర్ణం ఉన్నవారికి మంచిది. ప్రేగుల కదలిక సజావుగా జరుగుతుంది. శరీరానికి తేలికగా ఉంటుంది. ద్రాక్ష నీరులో ఐరన్ సమృద్ధిగా ఉండటం వల్ల రక్తం బాగా తయారవుతుంది. రక్తహీనతఉన్నవారికిఇదిమంచి సహాయం చేస్తుంది. బోరాన్, కాల్షియం లాంటి పోషకాలు ఎముక లను బలంగా ఉంచుతాయి. పళ్లు, గోళ్లు కూడా బలంగా ఉంటాయి. ఈ నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు. ఈ విధంగా ఎండు ద్రాక్ష నీరు శరీరానికి అన్ని విధాలుగా మేలు చేస్తుంది.

## స్పీడ్‌గా బరువు తగ్గాలని ట్రై చేస్తున్నారా..?



**ప్రతిరోజు వ్యాయామాలు చేయడం వల్ల బరువు తగ్గినప్పటికీ, మళ్లీ సింపుల్‌గా బరువు పెరిగిపోతున్నారు. అయితే, స్పీడ్‌గా బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు జామ ఆకులను తినడం వల్ల అద్భుతమైన ఫలితాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు.**

జామ ఆకుల్లో ఉండే వివిధ రకాల పోషకాలు మెటబాలిజంను మెరుగుపరిచి.. జీవన సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా జామ ఆకులను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా తగ్గుతాయి. దీనివల్ల గుండె జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కొంతమందిలో జామాకులు తినడం వల్ల నొప్పుల నుంచి కూడా విముక్తి కలుగుతుంది. స్పీడ్‌గా బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు రెండు పూటలు మూడు ఆకులు చొప్పున జామాకులను తినాల్సి ఉంటుంది.ప్రతిరోజూ కొన్ని జామ ఆకులతో టీ తయారు చేసుకుని కూడా వాడొచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకోసం జామ ఆకులను నీటిలో మరిగించి టీని తయారుచేసి తాగడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అలాగే, జామ ఆకులను పేస్ట్ చేసి చర్మానికి రాసుకోవడం ద్వారా చర్మ సమస్యలను దూరం చేస్తుంది. తరచూ జామ ఆకులను నమిలి తినటం వల్ల నోటి పరిశుభ్రతకు కూడా మేలు చేస్తుంది.

# కొబ్బరి మాంసం తినొచ్చా..?

**నిపుణుడు వాడిన CGM (నిరంతర గ్లూకోజ్ మానిటర్) ప్రకారం.. రెండు గంటల తర్వాత కూడా చక్కెర స్థాయిలో పెద్ద మార్పు కనిపించలేదు. ఇది కొబ్బరి నీటితో పోలిస్తే చాలా తక్కువ మార్పు. ఇది ఫ్లాట్ లైన్. అంటే చక్కెర ఎక్కడం లేదు. ఇది మంచి విషయం అని ఆ నిపుణుడు వెల్లడించారు.**

**100 గ్రాముల పచ్చి కొబ్బరిలోని పోషకాలు**

**కార్బోహైడ్రేట్లు - 15 గ్రాములు**
**ఫైబర్ - 9 గ్రాములు**
**కొవ్వు - 33 గ్రాములు**
**ప్రోటీన్- 3 గ్రాములు**



ఈ పోషకాల విలువలతో ఇది తక్కువ గ్లైసెమిక్ ఆహారంగా మారుతుంది. అంటే తిన్న తర్వాత చక్కెర శాతం ఒక్కసారిగా పెరగదు.

కొబ్బరిలో ఎక్కువగా ఉండే ఫైబర్ ముఖ్యంగా కరగని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిగా చేస్తుంది. ఈ ఫైబర్ కారణంగా గ్లూకోజ్ శరీరంలోకి నెమ్మదిగా విడుదల అవుతుంది. ఇందులో ఉండే MCTలు (మీడియం చైన్ ట్రైగ్లిసరైడ్లు) శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఇవి ఇన్సులిన్ అవసరం లేకుండానే పని చేస్తాయి. మొత్తం 15 గ్రాముల కార్బోహైడ్రేట్లలో 9 గ్రాములు ఫైబర్ కావడంతో శరీరానికి నికరంగా కేవలం 6 గ్రాములు మాత్రమే అందుతాయి. ఇది గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచుతుంది.



దయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి మాంసాన్ని స్మార్ట్ స్నాక్ గా తీసుకోవచ్చు. ఇది తక్కువ కార్బోహైడ్రేట్లతో శరీరానికి తృప్తినిచ్చే ఆహారం. 2017లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం MCTలు ఇన్సులిన్ స్పైక్స్‌ను తగ్గిస్తాయి. శరీర బరువు తగ్గటానికి కూడా ఇవి సహాయపడతాయి. అయితే తినే పరిమాణాన్ని



నియంత్రించాలి. ఎందుకంటే ఇందులో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది.

రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు.. గర్భధారణ సమయంలో మధుమేహం ఉన్నవారు కొవ్వును పరిమితంగా తీసుకోవాలి. తీపి కలిపిన కొబ్బరి ఉత్పత్తులు తినకూడదు. ఇవి చక్కెరను త్వరగా పెంచుతాయి.

కొబ్బరి మాంసం తీపి లేకుండా లేదా ముడి రూపంలో తింటే రక్తంలో చక్కెర శాతం గణనీయంగా పెరగదు. ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన పదార్థం. అందుకే మధుమేహం ఉన్నవారు, PCOS ఉన్నవారు లేదా గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచాలనుకునేవారు దీన్ని మితంగా తీసుకుంటే మంచిది.

## ఈ చనా రెసిపీ ట్రై చేయండి..

### తిన్నవారంతా ఫిదా అయిపోతారు..!

చనా అనేది ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారం. అల్పాహారానికి ఇది సరైన ఎంపిక. రోజును ఆరోగ్యంగా ప్రారంభించాలనుకునే వారికి ఇది మంచి వంటకం. చనాతో చేసిన వంటకాన్ని తయారు చేయడం చాలా సులభం. టిఫిన్ బాక్సులో కూడా పెట్టుకోవచ్చు. ఇది ఎప్పుడైనా తినేందుకు సరిపోతుంది. ఉడికించిన చనాతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.



**చనా వంటకానికి కావాల్సిన పదార్థాలు**

**చనా ఉడికించినవి - 2 కప్పులు**
**ఉల్లిపాయ - 1**
**టమోటా - 1**
**పచ్చిమిరపకాయ - 1**
**అంగుళం అల్లం - 1**
**కొత్తిమీర - స్పూన్**
**పసుపు పొడి - స్పూన్**
**గరం మసాలా - స్పూన్**
**ఉప్పు - రుచికి సరిపడా**
**నూనె - 1 టేబుల్ స్పూన్**
**కొత్తిమీర ఆకులు - 1 టేబుల్ స్పూన్**
**నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్**

**తయారీ విధానం**

ముందుగా, ఒక చిన్న కడాయి తీసుకుని అందులో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడైన తర్వాత పచ్చిమిరపకాయ ముక్కలు అల్లం ముక్కలు వేసి అవి కొద్దిగా వేగే వరకు వేయించాలి. అవి మంచి వాసన రావడం మొదలుపెట్టినప్పుడు కడాయిలో పసుపు పొడి వేసి వెంటనే ఉల్లిపాయ ముక్కలు కలపాలి. ఉల్లిపాయలు రంగు మారి మెత్తబడే వరకు బాగా కలుపుతూ వేయించాలి.

ఉల్లిపాయలు పూర్తిగా మెత్తబడిన తర్వాత టమోటా ముక్కలు వేసి కలపాలి. వెంటనే మిగిలిన పొడి మసాలాలు వేసి రుచికి సరిపడా ఉప్పు కూడా జోడించాలి. టమోటాలు కొద్దిగా మెత్తబడే వరకు ఉడికించాలి. ఇప్పుడు ముందుగా ఉడికించి పెట్టుకున్న శనగలు (చనా) వేయాలి. అన్నింటినీ బాగా కలిపి, మధ్యస్థ మంటపై సుమారు 5 నిమిషాలు ఉడికించాలి. శనగలు మసాలాలో బాగా కలిసిపోయేలా చూసుకోవాలి.

అన్నింటినీ ఉడికించిన తర్వాత మంట ఆపివేయాలి. వంటకంపై నిమ్మరసం చల్లి సన్నగా తరిగిన కొత్తిమీర ఆకులు పైన వేసి అలంకరించాలి. ఇది వంటకానికి అదనపు రుచి, సువాసనను ఇస్తుంది. ఈ వంటకాన్ని వేడి వేడిగా వడ్డించాలి. ఇది అల్పాహారంగానే కాకుండా సాయంత్రం వేళల్లో చిరుతిండిగా కూడా చాలా బాగుంటుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడే రుచికరమైన వంటకం ఇది.

# ఎల్ఐసీ లాభం రూ 19013 కోట్లు






**న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసీ ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలో చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.19,013 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 38 శాతం పెరిగింది. అయితే ఇదే కాలంలో కంపెనీ స్థూల ఆదాయం మాత్రం రూ.2,50,928 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు పడిపోయింది. అయినా వాటాదారులకు ఒక్కో షేరుపై రూ.12 చొపున తుది డివిడెండ్ చెల్లించాలని కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.**

ప్రీమియం ఆదాయం: గత ఏడాది జనవరి–మార్చి త్రైమాసికంతో పోలిస్తే ఈ సంవత్సరం తొలి ఏడాది ప్రీమియం ఆదాయం రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు పడిపోయింది. ఇదే సమయంలో రెన్యూవల్ ప్రీమియం ఆదాయం మాత్రం రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు చేరింది.

సంవత్సరం మొత్తానికి: 202425 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఎల్ఐసీ రూ.48,151 కోట్ల నికర లాభం నమోదు చేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఆర్జించిన రూ.40,676 కోట్లతో పోలిస్తే ఇది ఇది 18 శాతం ఎక్కువ. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ.8,53,707 కోట్ల నుంచి రూ.8,84,148 కోట్లకు చేరింది.

రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు: 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీ ఈక్విటీ మార్కెట్‌లో రూ.1.85 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 41 శాతం ఎక్కువ. ఇవిగాక రుణ పత్రాల్లోనూ రూ.80,000 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. పెట్టుబడుల విక్రయం ద్వారా 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.73,000 కోట్ల రాబడులు ఆర్జించినట్టు కంపెనీ తెలిపింది. ఈ సంవత్సరం పెట్టుబడులు మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని పేర్కొంది.

రూ.54.52 లక్షల కోట్ల ఆస్తులు
గత ఏడాది మార్చి నాటికి రూ.51,21,887 కోట్లుగా ఉన్న ఎల్ఐసీ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) ఈ ఏడాది మార్చి నాటికి రూ.54,52,297 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరానికి పాలసీదారులకు బోనస్ కోసం కంపెనీ రూ.56,190.24 కోట్లు కేటాయించింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది రూ.3,234.37 కోట్లు ఎక్కువ.

## బిఎస్ఎన్ఎల్‌కు రెండో వరుస లాభం

**18 సంవత్సరాల తర్వాత ఇదే ప్రథమం**




న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ లాభా ల బాటలో కొనసాగుతోంది. మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.280 కోట్ల లాభం నమోదు చేసింది. అంతకు ముందు డిసెంబరు త్రైమాసికంలో కూడా సంస్థ రూ.262 కోట్ల నికర లాభం ప్రకటించింది. 2007 తర్వాత బిఎస్ఎన్ఎల్ వరుసగా రెండు త్రైమాసికాలు నికర లాభాలు ఆర్జించడం ఇదే మొదటిసారని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ.849 కోట్ల నికర నష్టాలు చవిచూసింది.

ఏడాది మొత్తంలో తగ్గిన నష్టం: మార్చితో ముగిసిన 2024–25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి చూస్తే మాత్రం బిఎస్ఎన్ఎల్ కు నష్టాలు తప్పలేదు. అయితే 2023–24తో పోల్చితే నష్టం రూ.5,370 కోట్ల నుంచి రూ.2,247 కోట్లకు తగ్గింది. అంటే నష్టం 58 శాతం తగ్గిందన్న మాట.

2023–24 ఆర్థిక సంవత్సరంలో మూడు సర్కిల్స్ మాత్రమే లాభాలు నమోదు చేయగా, 2024–25 ఆర్థిక సంవత్సరంలో 10 సర్కిల్స్ లాభాలు నమోదు చేసినట్టు సింధియా చెప్పారు. ఇదే సమయంలో కంపెనీ స్థూల ఆదాయం 10 శాతం పెరిగి రూ.23,400 కోట్లకు, నిర్వహణ ఆదాయం 7.8 శాతం పెరిగి రూ.20,841 కోట్లకు చేరాయని సింధియా చెప్పారు.

## వరుసగా రెండోరోజు తగ్గిన బంగారం ధరలు..



దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. నిన్న పెరిగిన వెండి ధరలు కూడా ఈరోజు తగ్గాయి. నేడు (మే 28న) మీరు బంగారం లేదా వెండి కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళితే మాత్రం ముందుగా తాజా ధరలను తెలుసుకుని వెళ్లండి. ఈక్రమంలోగుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజుఉదయం 6.40 గంటల నాటికి హైదరాబాద్, విజయవా డలో 10 గ్రాముల 24క్యారెట్ గోల్డ్ రేటు రూ.160 తగ్గిపోయి రూ.97,470కి చేరు కుంది. 10గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.160పడిపోయి రూ.89,340కి చేరింది. ఇదేసమయంలో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.160 తగ్గి రూ.97,620కి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.89,490గా ఉంది.

**వెండి ధరల్లో మార్పు**

ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా స్వల్పంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో కేజీ వెండి ధర 200 రూపాయలు తగ్గిపోయి రూ.99,900కు చేరుకుంది. ముంబై, బెంగళూరు, పూణే, లక్నో, పాట్నా, సూరత్, అయోధ్య ప్రాంతాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. మరోవైపు హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడలో కూడా కేజీ వెండి రేటు 200 రూపాయలు పడిపోయి రూ.110,900కి చేరింది. కానీ చెన్నై, మధురై,పాండిచ్చేరి, త్రివేండ్రం ప్రాంతాల్లో మాత్రం వెండి ధరలు రూ.100 పెరిగి రూ.111,200 స్థాయికి చేరుకున్నాయి.

## కొనసాగుతున్న నష్టాలు.. 230 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్




అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావాన్ని చూపిస్తోంది. మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు బుధవారం కూడా అదే బాటలో కొనసాగాయి. అయితే విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగిస్తుండడం మాత్రం కాస్త కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. అయితే ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఈ రోజు కూడా నష్టాల బాటలోనే సాగాయి .

మంగళవారం ముగింపు (81, 551)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభనష్టాలతో దోబూచులాడింది. బుధవారం సెన్సెక్స్ 81, 244–81,613 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 239 పాయింట్ల నష్టంతో 81, 312 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 73 పాయింట్ల నష్టంతో 24, 752 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఎల్ఐసీ ఇండియా, సీడీఎస్ఎల్, ఐజీఎల్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎస్కార్ట్స్ కుబాటా, అరబిందో ఫార్మా, శ్రీ సిమెంట్స్, ఐటీసీ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 13 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 64 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.36గా ఉంది.

# వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

- అటవీ, రెవెన్యూ సరిహద్దు వివాదాలను సంయుక్త పరిష్కారించుకోవాలి
- అటవీ భూముల ఆక్రమణకు గురికాకుండా కాపాడండి
- వనమహోత్సవాన్ని విజయవంతం చేయండి
- అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, మే 28(నినాదం న్యూస్) :** వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ. ఎం.డేవిడ్. డీఎఫ్ వో నీరజ్ కుమార్. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా. ఏఎస్పీ చిత్తరంజన్. ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి అటవీ రక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జిల్లాలోని అడవిని. వన్యప్రాణులను రక్షించడం మన అందరి బాధ్యత అని. జిల్లాలో 56 శాతం అడవి ఉందని. అటవీ ప్రాంతంలో ఆక్రమణ జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అటవీ ప్రాంతంలో వేటగాళ్లు విద్యుత్ తీగలను అమర్చి వన్యప్రాణులను హతమారుస్తున్నారని. ఈ చర్య వల్ల అమాయకులైన వ్యవసాయ రైతులు. కూలీలు విద్యుత్ తీగలకు తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని. అడవి గుండా వెళ్తున్న విద్యుత్ తీగలను రోడ్డు పక్కనుండి వెళ్లే లాగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా సౌర గిరి జల శక్తి పథకం ద్వారా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు బోరు బావులు వేసి సౌర విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అటవీ. రెవెన్యూ సరిహద్దు వివాదాలను ఇరు శాఖల అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అంతకుముందు వన మహోత్సవ పై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 51 లక్షలు మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు. మొక్కలు నాటేందుకు శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి. 100 శాతం మొక్కలను రక్షించేలా అధికారులు కృషి చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కనగర్తి విద్యార్థులు

- మండల విద్యాధికారి, హెచ్ఎం వై.రమేష్



**ఓదెల(సుల్తానాబాద్), మే 28(నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కనగర్తి విద్యార్థు లు ఎంపికయ్యారని ఓదెల మండల విద్యాధికారి, జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వై. రమేష్ తెలియజేశారు.బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జి ల్లా స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభను చాటి జూన్ 1వ తేదీన జింఖానా గ్రౌండ్ హైదరా బాద్ వేదికలో జరిగే 11వరాష్ట్ర స్థాయి అ థ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి క్రీ డల్లో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులు దామ జయ 300మీ,60 మీ పరుగులో 2గోల్డ్ మెడల్స్ సాధించగా,కలవేణి వరుణ్ తేజ్ లాంగ్ జం ప్ ,కిడ్స్ జావెలిన్ త్రో గోల్డ్ మెడల్స్,కలవేన చరణ్ షాట్ పుట్ త్రో 300మీ రన్నింగ్ లలో సిల్వర్ మెడ ల్స్ సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## స్మశాన వాటికలో సమస్యల పరిష్కారానికి కృషి

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్, మే 28 (నినాదం న్యూస్):** స్మశాన వాటికలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ చెప్పారు.బుధ వారం మున్సిపల్ కేంద్రంలోని పూసాల స్మశాన వాటికలో సమస్యల పరిష్కారంలో భాగం గా ని రుపయోగంగా ఉన్న బోరును ఆధునికరించి అం దుబా టు లోకి తీసుకువచ్చారు. అలాగే స్మశాన వాటిక చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రా క్టర్ సహాయంతో తొలగించి పరిసరాలను పరిశు భ్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పూసాల పరిధిలో ఎవరైనా మృత్యు వాత పడిన ప్పుడు దహన, ఖననం చేసేటప్పుడు స్మశాన వాటికకు వచ్చే వారి బంధువులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని పలుమార్లు తమ దృష్టికి తీసుకురాగా పరిసరా లను పరిశుభ్రపరిచి ఆధుని కరించామన్నారు. వారి వెంట సానిటరీ సూపర్వైజర్ రాజ్ కుమార్ మున్సిపల్ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించిన నాయకుడు ఎన్టీఆర్

- రాజకీయంగా ప్రోత్సహం అందించిన చరిత్ర ఆయనదే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని టౌన్ మే 28 (నినాదం న్యూస్) :** బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతోపాటు ఆర్థిక చేయూతనిచ్చి సముచిత ప్రాధాన్యత కల్పించిన నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఒక్కడే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా మంథని పట్టణం లోని బొక్కలవాగు వంతెనపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం కంటే ముందు తెలంగాణాలోని అనేక మంది అట్టడుగు బడుగు వర్గాలు తల ఎత్తుకునే పరిస్థితులు ఉండేవి కావన్నారు. కానీ ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం తర్వాత బీసీలను గౌరవించి ఎస్సీలను ముందుకు తీసుక్నెరని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా గౌడ, ముదిరాజ్, పద్మశాలి, యాదవ కులస్తులకు రాజకీయంగా ప్రజాప్రతినిధులగా అవకాశం కల్పిస్తూ ప్రోత్సాహం అందించి తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. ఎన్టీఆర్‌తోనే ప్రజలలో రాజకీయంగాఎక్కువగా చైతన్యం వచ్చిందనే విషయాన్ని ఏనాటికి మర్చిపోమన్నారు.మహాత్మ జ్యోతిరావుపూలే ఎలాగైతే బడుగు బలహీనవర్గాల కోసం ఆలోచన చేశారో ఆయన తదనంతరం ఎన్టీఆర్ కూడా అదే రీతిలో ఆలోచన చేశారని ఆయన కొనియాడారు. మహనీయుల స్పూర్తితో ముందుకు సాగుతున్న తాము మహ నీయుల విగ్రహాలతో పాటు ఎన్టీఆర్ విగ్రహాన్ని సైతం ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ అంటేనే ఒక మహోన్నమైన నాయకుడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సత్తా ఏంటో పాకిస్థాన్‌కి చూపించాం

- పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి



**మంథని టౌన్, మే28 (నినాదం న్యూస్) :** ఆపరేషన్ సింధూరతో మన దేశం యొక్క సత్తా ఏమిటో పాకిస్తాన్ కి చూపించామని పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలో నిర్వహించిన తిరంగా యాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.భారత దేశ సైనికుల వీరోచిత పోరాటంతో పాకిస్తాన్ ఉగ్రమూకల భరతం పట్టి ప్రపంచ యవనికపై భారత జాతి కీర్తి ప్రతిష్టలను సగర్వంగా చాటిన వీర సైనికుల విజయోత్సవం అని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలోని తిరంగా ర్యాలీ ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ ర్యాలీలో రాజకీయ పార్టీలకు, మతాలకు అతీతంగా జాతీయవాదులు ఆపరేషన్ సిందూర్ మద్దతు దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం ఆనందంగా ఉందని అన్నారు, పహల్గం ఉగ్ర దాడికి దీటైన జవాబు అని, శత్రువు దేశాల కి భారత్ దేశ సత్తా ఏంటో అర్థం అయిందన్నారు. సింధు జలాలు ఆపి పాకిస్థాన్ కి చుక్క నీరు లేకుండా చేసి, ఉగ్రవాదులు దాడి కి పతీకారంగా చేయడమే కాకుండా, పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను నేల మట్టం చేసి వందకి పైగా ఉగ్రవాదులను మట్టుపెట్టి భారత్ వైపు కన్ను ఎత్తి చూడాలంటే భయం పుట్టేలా ప్రధాని నరేంద్ర మోడి చేసారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలమైన రాజకీయ సంకల్పం ,భారత సైన్యం యొక్క ఖచ్చితమైన దాడి శక్తికి కారణమని ఆయన తెలిపారు. ఆపరేషన్ సింధూర్ మోడీ అచంచల దృఢ సంకల్పానికి ఒక ప్రత్యేక చిహ్నాం అని ఆయన అన్నారు.అలాగే పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసినందుకు భారత సాయుధ దళాలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణరెడ్డి, కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్,మల్కా మోహన్ రావు,పోతారవేణి క్రాంతికుమార్, సబ్బానీ సంతోష్, విరావేన రాజేందర్, కొయ్యడ సతీష్, మారం శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి పూర్ణ చందర్, పాగే రంజిత్,రాంశెట్టి మనోజ్, కొంద్రు లక్ష్మణ్,ప్రభాకర్,కొత్త శ్రీనివాస్,తొట్ల రాజు,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కౌన్సిల్‌లో స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు

- సీపీఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్



**భీమదేవరపల్లి మే 28 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హనుమకొండ జిల్లా హనుమకొండ జిల్లా మహాసభలు ఈ నెల 26, 27 2 రోజులపాటు హసన్పర్తి మండల కేంద్రంలో జరిగాయి. ఈ మహాసభలలో నూతనంగా జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆదరి రమేష్,జుర్రు సంపత్ ఎన్నికయ్యారు నూతనంగా జిల్లా కార్యవర్గంలో మంచాల రమ ను ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కి సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ ఆదరి శ్రీనివాస్ కి హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్రె బిక్షపతి కి భీమదేవరపల్లి మండల మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి కృషి చేస్తాను వ్యవసాయ మహిళ కార్మిక కర్షక వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానుఅని సిపిఐ భీమదేవరపల్లి మండల కార్యదర్శి అదరి రమేష్ తెలిపారు.

## కాగజ్ నగర్‌లో ఉద్రిక్తత

- ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హౌస్ అరెస్ట్





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 28(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆరోపణలు ప్రత్యారోపణలు, సవాళ్లు ప్రతి సవాళ్లతో నియోజకవర్గంలో రాజకీయ వేడి కలుముకుంది. దీంతో పోలీసులు ఇద్దరిని హౌస్ అరెస్టు చేశారు. కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్ బాబును, గుంటూరు కాలనీలో కోనేరు కోనప్పను బుధవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కౌటాలలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు కోసం బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సవాల్ విసిరారు. దీంతో ఇరువురు బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. లా అండ్ ఆర్డర్ సమస్య అవుతుందని డీఎస్పీ రామానుజన్ ఇద్దరిని హౌస్ అరెస్టు చేశారు. ఇద్దరి నివాసగృహాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కౌటాలలో సిఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి ప్రాణహిత వైపు వెళ్లేందుకు ఇరు వర్గాల కార్యకర్తలను అనుమతించలేదు. అయినా భాజపా కార్యకర్తలు కొందరు ప్రాణహిత వద్దకు చేరుకొని, తమ నాయకుని పై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను ఖండించారు.

# నర్సింగాపూర్ బ్రిడ్జి పనులు మొదలయ్యేనా..?





**ధర్మారం మే 13 (నినాదం న్యూస్) :** అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా, అలాగే దేవుడు వరమిచ్చినా పూజారి కనకరించని చంద%శీ%లా ఉంది నర్సింగాపూర్ గ్రామస్తుల పరిస్థితి. ఇదేంటని అనుకుంటున్నారా కట్ చేస్తే, ఆ గ్రామంలోనికి రాకపోకలు కొనసాగించాలంటే రెండు వంతెనలు దాటిపోవాలి ఒకటి పత్తిపాక నుండి నరసింగాపూర్ లేగలమర్రి వెళ్లే రహదారిలో నర్సింగాపూర్ గ్రామాన్ని ఆనుకొని ఒకటి , రెండవది ఎల్లాపూర్ నుండి వచ్చే దారిలో ఒక వంతెన శిథిలావస్థకు చేరి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంది. వీటి పైన చెరువు నుండి వచ్చే వీటికి గతంలో ఒర్రెలు లపైన దశాబ్దాల క్రితం బ్రిడ్జి నిర్మించారు. వర్షాకాలంలో వర్షాలు బాగా కురిసి ఆ చెరువు నిండి ముత్తడి నుండి మరియు ఇతరత్రా వచ్చే వరద కూడా ఆవరద లో చేరి ఇళ్లలోకి మురుగునీరు చేరి ఆ పరిసర ఇళ్ల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఎన్ని రోజుల నుండి గడుపుతున్నారు. వర్షాలు బాగా కురుస్తున్నాయి అంటే వారికి భయం భయంగానే ఏ రాత్రి వరద తిరిగి ఇళ్లలోకి నీళ్లతో పాటు పాములు తేళ్లు విషపురుగులు ఎన్నోవచ్చి చేరి ఏ రకంగా మాకు హాని కలుగుతుంది అంటూ నిద్రాహారాలు మాని జీవనం సాగిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఎన్నో రోజుల నుండి ప్రజా ప్రతినిధులకు మంత్రులకు మొరపెట్టుకున్నా గాని ఎవరు కూడా కనికరించడం లేదని వారు అంటున్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు ఆగస్టు 2023 లో వేసీ పనులు మొదలైనట్టు హడావుడి చేశారు. కానీ ఇప్పటివరకు పనులు మొదలుపెట్టిన దాఖలాలు అక్కడ కనిపించడం లేదని అందుకే దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదని విధంగా ఉంది,ప్రభుత్వం ఒక కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేసి టెండర్ పిలిచి అటెండర్ ను గుత్తేదారు దక్కించుకుని ఇప్పటివరకు పనులు మొదలు పెట్టడం లేదని ప్రజలు అంటున్నారు.



**నారాయణ నిట్టూరు(గుత్తేదారు.) వివరణ.**

గత శాసనసభ ఎన్నికలకు ముందు బి ఆర్ ఎస్ ప్రభుత్వం టెండర్ పిలిచారు వాస్తవమే కానీ నేను వేరే చోట్ల చేసిన పనులకు బిల్లు రాక ఇబ్బంది పడుతున్నానని బిల్లులు వచ్చిన వెంటనే పనులు మొదలుపెడదాం అనుకుంటే ఇంజనీరింగ్ అధికారులు నాకు ఈ నర్సింగాపూర్ బ్రిడ్జి పనులకు సంబంధించిన చోట మొదలు మార్కింగ్ ఇవ్వాలి కానీ వారు నాకు సహకరించడం లేదని గుత్తేదారు నారాయణ అన్నాడు. ఆయననుచరవాణి ద్వారా వివరణ కోరగా ఈ విధంగా అన్నాడు. ఇదే విషయం పై ఇంజనీరింగ్ అధికారులను చదవని ద్వారా సంప్రదిస్తే వారి నుండి ఎలాంటి ప్రతిస్పందన లేదు.

**కనకట్ల రాజయ్య నర్సింగాపూర్.. వివరణ.**

(గ్రామస్తుడు) గత దశాబ్ద కాలంగా వర్షాకాలంలో భయం గుప్పెట్లో బ్రతుకుతున్నాము ఇకనైనా ఆలోచించి ప్రభుత్వం వెంటనే గొర్రె బ్రిడ్జి పనులు చేపట్టేలా గుత్తిదారుపై మా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఒత్తిడి తీసుకురావాలని అన్నాడు.

### ఎన్నోసార్లు విన్నవించాము..

**- స్వర్గం భూమేష్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు నర్సింగాపూర్**



మా గ్రామస్తుల పరిస్థితిని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎన్నోసార్లు విన్నవించాము ఆయన మా పరిస్థితిని ఆలోచించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని మాకు హామీ ఇచ్చాడు త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని ఆయన చెప్పాడు .

## నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

**కీసర ప్రతినిధి, మే 28, (నినాదం న్యూస్) :** నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ 5వ వార్డ్ కంటెస్టెంట్ కొండ సుజాత జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ విగ్రహనికి పూల మాల వేసి కేక్ కట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ విజ్జా శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్, కె.దయాకర్రావు, ఆంజనేయులు, పి. వెంకటేశ్వరరావు, ఉదిష్ణ, శివాజీ, శంకర్ గౌడ్, సుబ్బారావు, రమణ, రామయ్య, రమేష్, రవీందర్ రెడ్డి తదితర నాగారం టీడీపీ ఎన్ టి ఆర్ అభిమానులు కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక


**జవహర్ నగర్ , మే 28 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘంనూతన అధ్యక్షుడిగా చెన్నపురం యాదయ్యను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జవహర్ నగర్ కార్పొరేషన్లో బుధవారం భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నూతన కమిటీని నియామించారు. గౌరవ అధ్యక్షు డిగా కొయ్యడ వెంకటేశ్,ఉపాధ్యక్షులుగా బాబు, రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బూడిద వెంకటేష్, కమిటీ సభ్యులుగా శ్రీను, మురళి, రాములు, మధుసూధన్ రావు, పోచయ్య, మాధవ్ యాదవ్, అయిలయ్య, యాదగిరి, వీరస్వామి,



ప్రసాద్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, మే28 (నినాదం న్యూస్) :** వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపిటిసి రాంచందయ్య యాదవ్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ మనీష్ మాతృమూర్తి వాకిటి రాములమ్మ, బీఆర్ఎస్ కార్యకర్త హరినా రాయణ తండ్రి చిలుక రాములు చిత్ర



పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం, సీనియర్ నాయకులు శివన్న, సుధాకర్ ఆచారి, హరిత, బాలకృష్ణ, సువర్ణ, శ్రీనివాసులు, చిలుక సత్యం సాగర్, గ్రామ అధ్యక్షులు చిలుక వెంకట్ సాగర్, సింగిల్విండో డైరెక్టర్ చిన్నారెడ్డి, గుండెల తిరుపతయ్య యాదవ్, మహేష్ గౌడ్, గోవిందరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, అశోక్ గౌడు, హరీష్ సాగర్, చింతకాయల బాలరాజు, బాలరాజు యాదవ్, తోక తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ

**లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ అమలు**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**రాజీవ్ యువ వికాసం అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





**కరీంనగర్, మే 28(నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లికరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలి పాల్గొన్నారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కు బడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. కరీంనగర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ కిరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'దేశభక్తి కృతజ్ఞత'కు ప్రతీకగా రూ.10 లక్షల విరాళం

**సింగంసెట్టి అనురాధ అరుదైన సాహసం**

**అల్వాల్, మే28 (నినాదం న్యూస్) :** పిల్లలున్న కుటుంబం, పింఛన్ మీద ఆధారపడి జీవించే మధ్యతరగతి మహిళ అయిన శ్రీమతి సింగంసెట్టి అనురాధ, వజ్రా ఎన్క్లేవ్ కాలనీ, ఓల్డ్ అల్వాల్ నివాసితురాలు, ఇటీవల ముగిసి న 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా ప్రాణాల ను అర్పించిన భారత సైనికుల వీరత్వానికి గౌరవంగా రూ.10 లక్షలు విరాళంగా అందిం చారు. సొంత నిధుల నుండి ముఖ్యమైన భాగా న్ని విరాళంగా ఇవ్వడం అనురాధ ఔదార్యానికి మరియు దేశపట్ల ఉన్న అపారమైన ప్రేమకు నిదర్శనం. బుధవారం నాడు, ఆమె ఈ విరాళా న్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తెలంగాణ అండ్ ఆంధ్ర సబ్ ఏరియాకి చెందిన సీనియర్ ఆర్మీ అధికారులు బృందాధిపతి నంజుండేశ్వర ఎన్.వి మరియు కర్నల్ వీ.సురేష్ గౌడ్‌కు అధికారికం గా అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఇది కేవలం ఒక విరాళం కాదు. మన దేశాన్ని రక్షించేందుకు ప్రాణత్యాగం చేస్తూ పోరాడుతున్న సైనికుల పట్ల నా మనసులోని ప్రేమను, కృతజ్ఞతను తెలియజేసే మార్గం. ప్రతి పౌరుడిగా మనం దేశ రక్షకుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి. ఈ విధమైన సేవాభావాన్ని మన సంస్కృతిలో భాగంగా చేసుకోవాలి ఆమె అని పేర్కొన్నారు. బృందాధిపతి నంజుండేశ్వర ఆమె



విరాళాన్ని ప్రకటిస్తూ ఆమె మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు సైన్యంలో ఉన్న ప్రతి సైనికుడి మనోధైర్యాన్ని మరింత పెంచుతాయి. శ్రీమతి అనురాధ నిర్ణయం దేశ ప్రజల ప్రేమను ప్రతిబింబిస్తుంది అన్నారు. దేశానికి ఓ సామాన్య పౌరురాలు చేసిన ఈ అసాధారణ సేవచరణం మనకు స్ఫూర్తిదాయకం.

## వానకాలం నాట్లు వేసేలోపే..

# రైతు ఖాతాలో రైతుభరోసా వేస్తాం

**ఎరువులు, పురుగుమందులను తగ్గించి సాంప్రదాయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు**



**నల్లగొండ ప్రతినిధి 28 (నినాదం న్యూస్) :** రైతు వ్యవసాయ రంగంలో అన్ని ఒడిదుడుకుల ను ఎదుర్కొని నిలదొక్కుకున్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని, వ్యవసాయాన్ని పండగ చేయడంలో సహకరిస్తుం దని తెలిపారు. ఈ సంవత్సరం 15 రోజుల ముందే తొలకరి పలకరించిందని, ఇందుకు తగ్గట్టుగా రైతులు ఎలాంటి పంటలు వేసుకోవా లో ప్రణాళిక చేసుకోవాలని కోరారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలం గాణ నిలిచిందని, ధాన్యం పండించిన రైతులకు 1150 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా,రైతు భీమా, ఎరువులు, విత్తనాలు సకాలంలో ఇచ్చినప్పుడే రైతు సక్రమంగా వ్యవసాయం చేయగలడన్నారు. కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా, చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. నల్గొండ జిల్లాలో త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి నిచ్చే కొత్త పంటలను పండించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా, విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటివి సకాలంలో రైతుకు అందజేసినప్పుడు రైతు సరైన విధంగా పంటలు పండించగలుగుతాడని తెలిపారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల వద్ద ఏర్పాటు చేస్తున్న వెండ్ల విషయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ తో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని ఆయన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి సూచించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రజాపాలన అందించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, మంత్రుల ప్రత్యేక పర్యవేక్షణలో పరిపాలన కొనసాగు తున్నదని, చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం విషయమై జాతీయ రహదారి సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడు తూ చిట్యాల మార్కెట్ యార్డ్ పరిధిలోకి వచ్చే ఎనిమిది గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ యార్డులో ఉన్నాయని, వాటిని చిట్యాల మార్కెట్ యార్డ్‌లో విలీనం చేయాలని, నార్కెట్‌పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులను పూర్తి చేయటం, గోడౌను చేయాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. చిట్యాల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నర్రా వినోద, వైస్ చైర్మన్‌గా ఐత రాజు యాదయ్యతో పాటు మరో పదహారు మంది సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయా దేవి ప్రమాణ స్వీకారం చేయించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలి

**జన సంచారం ఉన్న ప్రదేశాలలో ఉత్పత్తులను ప్రదర్శించాలి**

**ఖమ్మం మహిళా మార్ట్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, మే28(నినాదం):** మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రి, ఖమ్మం నగరంలో 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలు, వస్తువుల విక్రయం కూడా వారి ద్వారానే జరగాలని పట్టుదలతో జిల్లా కలెక్టర్, మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. దళారులకు లాభం వెళ్లకుండా మహిళా సంఘాలు లాభ పడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా మార్ట్ ఏర్పాటు చేసిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు హైదరాబాదులో ని శిల్ప కళారామం వేదికలో అవకాశం కల్పిం చారని తెలిపారు. అదే విధంగా ఖమ్మంలో ప్రయోగాత్మకంగా ఖమ్మం మార్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఖమ్మం నగరంలో నాలుగు వైపులా ఉన్న నాలుగు మార్కెట్లలో కూడా మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మార్ట్ లాంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుకు వ్యాపారం జరగాలంటే అన్ని చోట్ల ప్రదర్శనలు చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళల ను ప్రత్యేకంగా ఆర్థికంగా బలోపేతం చేసేందు కు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమా న్ని అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మన ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, మహిళలకు లాభం కలిగేలా అనేక కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు చేస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పూనుకొల్లు నీరజ, మునిసిపల్ కమీ షనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీఓ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పకోవడం సరైనదేనా..

**సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు**



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రి స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది.ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటు న్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు. అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.




# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ ప్లాన్...

గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హీరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.



# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్



పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్ గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ– లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు– చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.



థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో శివరాజ్ కుమార్ తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్‌కు ఎలాంటి ఫ్యాన్ ఫాలో యింగ్ ఉందో మనకు తెలిసిందే హీరోలో సైతం ఆయనకు పిచ్చ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక ప్రజంట్ మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' మూవీ నటించాడు. త్రిష, శింబు వంటి స్టార్స్ అందరూ భాగం కాబోతున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

**కమల్‌తో అనుబంధం మరువలేనిది**

ఇటీవల చెన్నైలో ఈ సినిమా ఆడియో ఈవెంట్‌లో ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్ కుమార్, తన అభిమాన నటుడి గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకసారి కమల్ సర్ మా ఇంటికి వచ్చారు. నాన్నగారితో మాట్లాడుతుంటే నేను పక్కన నిలబడి ఆయన్నే చూస్తూ ఉన్నాను. అప్పుడు ఆయన నన్ను చూసి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత నేను ఆయన్ని కౌగిలించుకోవచ్చా అని అడిగాను, ఆయన నవ్వుతూ సరే అన్నారు. ఆ తర్వాత నేను మూడు రోజుల వరకు స్నానం చేయలేదు. ఆయన వాసన నాపై అలాగే ఉండాలని. ఆయనంటే నాకు అంత అభిమానం. అలాగే నేను క్యాన్సర్‌తో పోరాడుతున్న సమయంలో కమల్ హాసన్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ ఎప్పటికి మర్చిపోలేను. నాకు నా తండ్రి డాక్టర్ రాజ్‌కుమార్‌తో మాట్లాడినట్లు అనిపించింది' అని శివరాజ్ కుమార్ వెల్లడించారు.

# హరిహర వీరమల్లులో అదిపోతున్న సాంగ్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్ డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది. లిరిక్స్ బ్యాగ్రౌండ్ స్మూత్‌గా కిక్కిచ్చేలా ఉందని చెప్పాలి. కీరవాణి మంచి ట్యూన్‌ని అందించగా శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది. ఇక ఈ సాంగ్ లో లిప్సిక భాష్యం గొంతు, బాగా ప్లస్ అయ్యిందని చెప్పాలి. అలాగే సాంగ్ లో విజువల్స్ కూడా ఒకింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. సాంగ్ మూడ్ కి తగ్గట్టుగా సెట్ చేసిన సెట్టింగ్స్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక నిధి అగర్వాల్ అయితే మెయిన్ ఎసెట్ అని చెప్పవచ్చు. తన గ్లామర్ ఇంకా తన డాన్స్ మూమెంట్స్ సాంగ్ లో చాలా బాగున్నాయి. మొత్తానికి నాలుగో పాట కూడా అదిరిపోయింది.

# మిరాయ్ టీజర్ అదుర్స్

హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవైటెడ్ టీజర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741